నవశక్తి

Vol. 1, no. 48

(Dec. 7, 1938)

బెజవాడ, 1938

Navaśakti

Vol. 1, no. 48

(Dec. 7, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

జమీందార్ల దాడిని ఎదుర్కోండి!

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

సంపుటం 1 } బుధవారము 7–12–38 బెజవాడ {సంచిక 48

24 పేజీలు

అణా

నవశక్తి

[illegible]

7 రూపాయలకు

[illegible]

పుస్తకములు 24

[illegible]

[redacted]

[illegible]

కంపెనీ

[illegible] మద్రాసు.

Best copy available.

వివిధ రాజకీయాలు

అంతగొంచె వినం ఎవ్వరివైనా

మద్రాసు అసెంబ్లీలో రాజాజీ కాంగ్రెసు ఎవి కారాదని ఇచ్చిన హామీని ఉద్యోగులు లక్ష్యపెట్టటం లేదని గొంతె వినం నడిచే సంస్థలున్నట్లు చెప్పుతున్నారు. కేపిటల్ మెంబరో పేపర్లో ఒక్కటి సర్కిల్యరైనాదే ఉన్నాయి. వీటిని ఉంచే ఉద్దేశం ఉన్నారు. మన ఆంగ్లేయ నాయకుడు, కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన ఉద్యోగులను భయపెడుతారు, వేరు ఆవరణ సంస్థలు [illegible] ఉన్నారు. రాజాజీ రావాల్సి ప్రజలను అలానే చెప్తున్నారు, [illegible] కేపిటల్ మెంబరోను పాటను పోయిన అంతగొంచె వినం చెప్పేదేము దానికి ఆ విషయం సంఘమును విడమరిచారా, కాంగ్రెసు మంత్రి వర్గం.

లా ఎండ్ ఆర్డరు

కాంగ్రెసు మంత్రులు ప్రొవిన్షు మొత్తంలో సమా వంగా లా ఎండ్ ఆర్డరు కాపాడుతున్నారని, దాని పేరంతో వ్యాపిస్తున్న సోషలిజం, కమ్యూనిజం ప్రవృత్తులను, రాజ్యాంగ పద్ధతుల ఎదిర్కొనాలని కోరారు రాష్ట్రీయ మైసూరు, ప్రాదేశిక "ఈ క్లిష్ట రోజుల్లో మేము పరి పాలనా నిర్వహణను చాల ధర్మంతో చేయగలమని నమ్ముతున్నాము" అన్నారు. సామ్రాజ్య వాదమునుండి లా ఎండ్ ఆర్డర్లు రక్షిస్తున్నందుకు అభినందనలు పొందుట కాంగ్రెసు మంత్రుల పని మెప్పుకాము. సామ్రాజ్య వాదం ఆగ్రహానికి గురి అగుట పోషం స్థుల కమ్యూనిష్టులను సంతోషం, ఏమంటే భారతీయ ప్రజా సామాన్యం సామ్రాజ్య వాదుల సంకెళ్ళనుంచి విముక్తి చెంద కోరుతుంది. సామ్రాజ్య వాదం ఆగ్రహానికి గురియైనవారు ప్రజలకు సన్నిహితులు, రాజాజీగారు ఈ సంగతి గుర్తించాలి.

ఒక మత విభేదాలు కావు!

హిందూ మహా సభ, ముస్లిమ్ లీగులు ఆయా మతాల రక్షిస్తామంటూ ప్రజలలో మత కలహాలు లేవొడ్తు లుంటాయి. కాని రెండు పక్షాల నాయకులు సమయం వచ్చినపుడు బ్రిటీషువారితో చేతులు కలపడానికి పోటీ పడతారు. పంజాబులోముస్లింలీగునాయకులు సర్.సికందర్‌హయత్ ఖాన్, హిందూ మహాసభా నాయకుడు రాజా నరేంద్ర నాథ కలసి మంత్రివర్గం యేర్పరచారు. బెంగాల్ హక్ మంత్రి వర్గంలోనూ హిందూ మహాసభ నాయకులు న్నారు. సంయుక్త రాష్ట్రాలలో టెనెన్సీ బిల్లును వ్యతి రేకించడానికి హిందూ మహాసభ ముస్లింలీగు నాయకులు ఏకమయ్యారు. అందుచేతనే యు. పి. రివెన్యూ మంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయి ముజఫర్ పూర్ రాజకీయ సభలో "ముస్లిమ్‌లీగ్‌లో ఎవా ఎందరూ [illegible] మును కావాలంటే, కాంగ్రెసు–ముస్లింలీగ్ ఒప్పం దం వల్ల హిందూ మహాసభ వారు కూడా [illegible] వచ్చి [illegible] వినాదా." అన్నారు.

సంస్థానాధిపతుల సభ

స్వదేశ సంస్థానాధిపతులలో ప్రజా ఉద్య మం ప్రజ్వరిల్లుతోంది, పోలీసు కాల్పు లతోను, నిర్బంధాలు ప్రయోగించి దాన్ని అణచడానికి ప్రజా పోరాటాన్ని ఎదుర్కొంటుం టే, ఫెడరేషన్లో వీరి సంబంధం వేరా లేదా అనే విషయం సంస్థానాధిపతులు మౌనంగానో సమాలోచిస్తున్నారు, వీరి గురించో స్థాయి సంఘాన్ని నియమించారు.

కాంగ్రెసు పార్టీ గోవిందు ఏమిస్థితిలో సెంట్రల్ అసెంబ్లీ జీవితం పొడిగించబడుతుంది. అంటే ఫెడరే షను భారతీయుల నెత్తిపై సామ్రాజ్యవాదులు రుద్దడాని కి సంసిద్ధులై వున్నారని అర్థం. ఇందులో సంస్థా నాధీశులు సామ్రాజ్య వాదంతో చేయి కలుపుట నిశ్చ యము. ఫెడరేషనువల్ల లాభం పొందే సామ్రాజ్య వాదము, సంస్థానాధీశులు ఏకమవుతున్నారు. దానివల్ల నష్టపడే బ్రిటిషు ఇండియా ప్రజలు, సంస్థానాల ప్రజలు కలసి పోరాడాలి. ఇందులో మన కర్తవ్యాన్ని ఎందుకు విస్మరిస్తాం?

పెల్లుబికాయిపోయి యింకా సంస్థానాల పోరాటం నుంచి కాంగ్రెసు సంఘాలు వేరుగానే వుండాలంటు న్నారు. మైసూరు రాష్ట్ర కాంగ్రెసు సంఘం సంస్థానాల ప్రజల పోరాటంలో బయటివారి సహాయం పనికిరాదని పోషిస్తూనే వచ్చింది వచ్చింది. వారి మోక్షం వారి చేతుల్లోనే వుందని వేదాంతం చెబుతూంది. కాని ఆర్థికమైన వారు తమ ప్రత్యర్థుల ఎదిరించుటలో, ఒం టరులను సాయపడుట రాజనీతి. కాంగ్రెసు సంఘాలు దూరంగా వుండాలనే ఈ దౌర్భాగ్య పాలసీకి కారణ మైన హరిపురా తీర్మానం రద్దు చేయాలి. సంస్థానాల ప్రజా పోరాటాన్ని బ్రిటిషు ఇండియా స్వాతంత్ర్య పోరాటానికి జోడించి బ్రిటీషు సామ్రాజ్యముతో పోరా టము సాగించడానికి కాంగ్రెసు నాయకత్వము వహిం చాలి. రాబోవు వర్కింగు కమిటీ అందుకు పూను కోవాలి.

నేషనల్ గార్డ్సు

బ్రిటిషు పరిపాలనలోని నిర్బంధ శాసనాల్లో ఒకటి ఆయుధ శాసనము. దీని వలన భార తీయులు నిరాయుధులు చేయబడ్డారు. ప్రజా సామా న్యము తిరుగుబాటు చేసికొనే శక్తిని నాశనం గావించ డానికి దీన్ని సామ్రాజ్య వాదులు ప్రయోగించారు. దీన్ని [illegible]

[illegible]

వేర్పాట్లు గావించాలని ఎంచుకున్నారు.

[illegible]

బొంబాయి [illegible] కాంగ్రెసు [illegible] హొసురం పరిశీలించారు. [illegible] ఆడ్డు తగలరాదని [illegible] కాంగ్రెసు [illegible] మెంబర్లు [illegible] 11 [illegible] మాత్రం, [illegible] పెట్టారు. కాంగ్రెసు [illegible] జరిపుట నేరమని చెప్పారు. [illegible] కాపాడు కాంగ్రెసు [illegible] కాంగ్రెసు మంత్రివర్గం [illegible] అందుకు [illegible] విద్రోహులు అధికారులతో [illegible] వధానికి ప్రోత్సాహమిస్తారు.

[illegible]

ఇటీవల రాజకోటలో [illegible] ప్రాంత నాయకులు [illegible] "కాంగ్రెసు వారి రాష్ట్ర పరిపాలనను [illegible] ఎంత విలువో, ఫెడరేషను [illegible] లకు అంతే విలువ" అన్నాడు. కాంగ్రెసు అధ్యక్షుడు సుభాష్ బోసు ఫెడరేషనుపై భారతీయుల అంతట పోరాటం సాగిస్తామంటున్నారు. అంటే కాదు. [illegible] ఉపన్యాసంలో, "ఫెడరేషను సమస్యను ప్రభుత్వం వాయిదా వేసినంత మాత్రాన మనం ఊరకనే వుండము. మన ఓర్పుకు హద్దున్నది. మన కోర్కె లకు వాళ్ళు అనుమతించకపోతే వాటిని పొందే కార్య విధానం ఆలోచించాలి. బ్రిటిషు ప్రభుత్వం సంస్థానా ధీశులకు సహాయంగా వున్నట్లే, కాంగ్రెసు సంస్థాన ప్రజలకు సహాయంగా వుండాలి. హరిపురా తీర్మానంలో మాటల అర్థం ఏమయినా కాంగ్రెసు యిష్టమున్నా లేక పోయినా సంస్థాన ప్రజల పోరాటంలో జోక్యం కలుగ చేసికోక తప్పదు" అన్నాడు. ఈ విషయాన్ని [illegible] చెప్పడానికి కాంగ్రెసు అధ్యక్షుని వెనుక భారత ప్రజ లందరి బలం వుంది.

నవశక్తి

7—12—38 బుధవారం

జమీందార్ల దాడిని ఎదుర్కోండి!

జమీందారీ విచారణ సంఘ నివేదిక వెలువడింది. మెజారిటీ రిపోర్టును, మీర్జాపూర్ రంగస్వామి అయ్యంగార్ల ప్రత్యేక రిపోర్టులను వేరొకచో ప్రకటించాము. మెజారిటీ రిపోర్టు విప్లవకరమైన సూచన లేనియు చేయకపోయినను, జమీను రైతుల దుష్కర స్థితిని తొలగించుటకు హృదయపూర్వక ప్రయత్నం చేస్తూంది. దానిలో ఉన్న లోట్లు, పొరపాట్లు తొలగించి తమకు యింకెక్కువ తోడ్పడుటకు, ఆచరణలో పెట్టుటకు జమీన్ రైతులు, ఆంధ్ర రైతాంగము తమ ఐక్యతా బలాన్ని ఎలుగెత్తి చాటాలి.

అంతే గాదు. మైనారిటీ రిపోర్టులు రైతాంగమునకు రెండు రకాల శత్రువులున్నారని స్పష్టము చేస్తూన్నాయి. ఒకరు జమీందారులు. మరొకరు అతివాదులవలె పైకగపడుచూ పరోక్షంగా జమీందారులకు సాయపడువారు. మీర్జాపూర్ రాజా రిపోర్టు అసలు భూమికి నాథుడు జమీందారే యనియు, రైతు సాగు చేయు హక్కు మాత్రమే కలిగి వున్నాడనియు, శిస్తు రేట్లను హెచ్చించు హక్కు జమీందారు కిగ్గి వున్నాడనియు చెప్పుచూ పురాతన జమీందారుల ప్రభువు సామ్రాజ్యవాదుల కను సైగల మెలగుచూ, నోరు లేని రైతు ప్రజానీకపు కష్టార్జితాన్ని దోచుకొనుటకు సంపాదించిన హక్కులను, కొంచెమైనను తగ్గించుటకు కాంగ్రెసువారు ప్రయత్నించుచున్నారు. అదేమున్యాయమని జమీందార్ల ప్రతినిధియగు మీర్జాపురం ఎదిరించుటలో ఆశ్చర్యము లేదు. తమ హక్కులను రక్షించుకోవడానికి, రైతుల బలాన్ని తగ్గించడానికి, కౌలుదార్లకు ఆ హక్కులు ఈ హక్కులు ఇవ్వాలని, మహా కౌలుదార్ల శ్రేయస్సు కోరే వ్యక్తిగా నటిస్తూ ఉన్నాడు.

మరి రంగస్వామయ్యంగారు రిపోర్టులో ఒకవైపు తాను అసలు పర్మనెంటు సెటిల్మెంటుకు, వ్యతిరేకమని అంటున్నాడు. అంతేగాక రైతుకు ప్రభుత్వానికి మధ్య వేరొక ఏజన్సీ వుండటానికే వ్యతిరేకులమని కూడ తెల్పుతున్నాడు. మరొక వైపు జమీందార్లకు రైతు లివ్వవలసిన శిస్తు రేట్లు 1801 నాటి పరిమితి (లెవెల్)కి తెచ్చుటను వ్యతిరేకించుతున్నారు. అభివృద్ధి నిరోధకమైన జమీందారీ విధానమే పోవాలని ఒకప్రక్క కోరుచూ, మరొప్రక్క జమీందారులు రైతులనుండి రాబట్టుకొను శిస్తు మాత్రం రైత్వారీ రేట్లకంటె తగ్గకూడదని చెబుతున్నారు. ఒక వంక జమీందారీ విధానం పోవాలను నినాదం; మరొక వంక జమీందారీ ఆదాయం తగ్గకూడదను ఆక్రోశం. రైతులు ఇట్టి పరోక్షపు జమీందారీ అభిమానులను ఒక కంట చూడాలి.

జాతీయ పత్రిక అని చెప్పుకొనే హిందూ, ఏళ్ళు నిండిన కాంగ్రెసు పత్రిక కృష్ణా కూడ జమీందారులకు తోడ్పడు పద్ధతులనే అవలంబించాయి.

జమీందారుల పేష్కషు ఎలెనే, జమీన్ రైతు లిచ్చు శిస్తుకూడా స్థిరంగా వుండుట; దాని కోసం శతాబ్దం పైగా జమీందారులనుభవించుచున్న హెచ్చు శిస్తులను తగ్గించుట, అశాస్త్రీయం అన్యాయంగా హిందూ పత్రికకు కాన్పించుతున్నాయి. రిపోర్టులో చెప్పినటుల, తమకున్న రాజకీయ పలుకుబడి నుపయోగించుకొని రైతుల నుండి హెచ్చు శిస్తులు వసూలు చేసుకోవడంవల్ల పెరిగిన జమీందారుల అక్రమ ఆదాయం, తగ్గించుటలోని అన్యాయమేమో మాకు తోచుటలేదు. అక్రమముగా హెచ్చు చేయబడిన శిస్తుల తగ్గించుటే గాక, ఇది వరకు హెచ్చుగా వసూలు చేసిన మొత్తాలను రైతుకు ముదరా యిప్పించుటకూడా న్యాయమేనని అంటాము. దోపిడి గాండ్రనుండి, దోచుకొబడిన రైతులకు, తిరిగి ఆస్తిని రాబట్టుకొనుట సక్రమమే।

కృష్ణా పత్రిక అన్ని విషయాల్లోనూ—విపరీతముగనర్సుల విషయంలో మహా—రాజాజీమంత్రి వర్గాన్ని బలపరచుచున్న కాంగ్రెసు పత్రిక, అట్టిది కాంగ్రెసు ప్రభుత్వంచే నియమింపబడి జమీన్ రైతులకు మేలుచేయ నెంచిన ప్రకాశం కమిటీ రిపోర్టును ఒక విధంగా ఎదిరించుట లేక రైతులకు వ్యతిరేకంగా సెంసులు వెదకుట విచిత్రమే। జమీన్ రైతుల శిస్తు రేట్లు 1801 నాటి పరిమితికి తగ్గించిన, రైత్వారీ రేట్ల కంటె కూడ తగ్గుననియు, జమీందార్ల ఆదాయము తగ్గి, జమీన్ రైతుల స్థితి బాగుపడునని ఒప్పు కొంటూంది. కాని దీని వలన ప్రభుత్వానికెట్టి ఆదాయం రాదని వాపోవుచున్నది. ఆ పరిమితికే రైత్వారీ రేట్లు తగ్గించాలిని వస్తుందేమోనని భయపడుతూంది. 'రాజుగారికంటె రాజభక్తి పరాయణమై' కాంగ్రెసు ప్రభుత్వ యంత్రం నడచుటకు కావలసిన ఆదాయం కొరకు ఆవేదన పడుచున్న సోదర పత్రికకు మా సానుభూతి. కాని మరు క్షణంలోనే 'కృష్ణా' రంగస్వామయ్యంగారి రిపోర్టును బలపరుస్తూ, రైత్వారీ రేట్లతో సమానంగా జమీన్ రైతుల శిస్తు రేట్లుండాలంటుంది. పెర్మనెంటు సెటిల్మెంటు ప్రకారము జమీందార్లు ప్రభుత్వానికి చెల్లించాలిసిన పేష్కషు స్థిరంగా వుండు నప్పుడు, తాము సూచించిన పద్ధతివల్ల ప్రభుత్వ ఆదాయం ఎటుల వృద్ధి పొందునో పరిగణించక పోవుటలో, కృష్ణా పత్రికయొక్క నిజమైన ఉద్దేశ్యం బయటపడుతూ ఉంది. అంతేగాక కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో రైతు లందరి పన్ను భారాన్ని తగ్గించుటకు వాగ్దానం చేయబడింది. దాని ప్రకారము ప్రకాశం కమిటీ జమీన్ రైతుల సమస్యా పరిష్కారానికి ప్రయత్నించింది. తక్కిన రైతుల శిస్తు భారాన్ని తగ్గించుటకు కాంగ్రెసు ప్రభుత్వం యికముందు ప్రయత్నించాలి.

అయితే కాంగ్రెసు ప్రభుత్వ యంత్రం నడచుటకు కావలసిన ఆదాయము కొరకు వేరు మార్గాలు లేవా? నిజమే! ప్రకాశం కమిటీ సూచనల ప్రకారం 1801 రేట్లే నిర్ణయించినా నాటికంటే నేడు సాగుచేయుచున్న భూమి హెచ్చు నది గాన జమీందారుల ఆదాయం పెర్మనెంట్ సెటిల్మెంటు నాటి కంటే హెచ్చుగానే ఉంటుంది. అందుచే కాంగ్రెసు ప్రభుత్వం జమీందార్లపై ఆదాయపు పన్ను విధించాలి. ప్రజోపయోగమైన కార్యాలు చేయడానికి — ఎంత కొద్ది ఆదాయం వచ్చినా రైతుపై పన్ను వేస్తున్నప్పుడు, రెండు వేలు పైగా సంపాదించు వర్తకునిపై ఆదాయపు పన్ను విధించునప్పుడు, వేలు, లక్షలు తాము కష్టపడకుండానే పొందుచున్న జమీందారులపై ఆదాయపు పన్ను విధించుట అక్రమము కాదు. ప్రజోపకరమైన నిర్బంధ విద్యా విధానము, ఉచిత వైద్య సహాయము అమలు జరుపుటకు కావలసిన సొమ్ము రాబట్టుటకు ఇది చక్కని విధానము. ఇంతేగాక గాంధీగారు సూచించిన మరణ సుంకాలు ద్వారా కూడా ఆదాయం వృద్ధి చేయవచ్చును.

ఎట్టి నష్ట పరిహారం యివ్వకుండా జమీందారీ విధానాన్ని రద్దు చేయుట సోషలిస్టు పార్టీ ఆశయం, అదప్పుడు అయినా జమీన్ రైతులకు సాధ్యమైనంత సాయం చేయుటకు పూనుకొన్న ప్రకాశం గారికి మా అభినందనాలు తెలియజేస్తున్నాము. జమీందార్ల దాడి నెదుర్కొంటూ రైతులు ఈ క్రింది కోర్కెలకు ఆందోళన చేయాలి.

(1) సంయుక్త రాష్ట్రాలలోవలె 250 రూపాయలకుపైగా పేష్కషుచెల్లించు జమీందారులకు 50 యకరాల మించిన స్వంత కమతం ఉండరాదని బిల్లులో చేర్పవలసినదని రెవిన్యూ మంత్రిగారిని, కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరుచున్నాము.

(2) ఈ బిల్లు పర్మనెంటు సెటిల్మెంటుకు తర్వాత వచ్చిన మొఖాసాదారీ, యినాము రైతులందరికి వర్తించునట్లు చేయాలి. లేనిచో ఇట్టి హక్కులే ఒసంగు వేరు బిల్లును వెంటనే తీసికొని రావలయునని కోరుచున్నాము.

ఇంతేగాక, యింకోక చోట సుందయ్య గారు సూచించిన ఇతర సూచనలను కూడ మేము పూర్తిగా బలపర్చుచున్నాము.

జమీన్ రైతులు, యావత్ రైతాంగము, తమ ఐక్యతా శక్తిని వెల్లడించుటకు యిదియే సమయం. ప్రకాశం కమిటీ రిపోర్టును బలపర్చండి. రైతు లందరూ కాంగ్రెసు మంత్రివర్గం వెనుక వున్నారని యెలుగెత్తి చాటండి.

వేరొకచో ప్రకటించిన, రాష్ట్ర రైతు సంఘంవారి కార్యక్రమాన్ననుసరించి ఆందోళన కొనసాగించండి। శత్రువులయిన జమీందారుల దాడిని, మిత్రుల వలె కన్పడే శత్రువుల వితండ వాదాల్ని, ఎదుర్కొని జమీన్ రైతులు తమ హక్కుల కాపాడుకోవాలి; జమీన్ రైతులకు, రైత్వారీ రైతులు తోడుగా నిల్చి ఆందోళన చేయాలి।

ప్రకాశం గారి కమిటీ రిపోర్టును బలపరచండి।

జమీందార్ల దాడిని ఎదుర్కోండి।

బెంగాల్ జూట్ కార్మికులు

జనరల్ స్ట్రయిక్‌కు సిద్ధమౌతున్నారు

పంపిలపాక

మిల్లులో ప్రమాదం.

"పంపలపాకలోగల రామచంద్రా స్పిన్నింగుమిల్లులో 19-11-38 వ తేదీని మిల్లులో పని చేయుచుండగా, మేడపాటి లక్ష్మిరెడ్డి అను కార్మికునికి ప్రమాదము సంభవించినది. కుడిచేతి వ్రేళ్లు పూర్తిగా నలిగిపోయి నవి. మా గ్రామ సమీపమున కొంకుదురు ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నాడు. ఈ ప్రమాదములు సంభవించిన కార్మికులకు మిల్లువారు ఏ విధమైన సహాయము గాని చేయుటలేదు. రమారమి 4,5 మాసములక్రిందట మిల్లులో పని చేయుచుండగా ప్రమాదము సంభవించిన కూలీలు, బసవ సూరన్న, చేయి పూర్తిగా నలిగినది. ఇప్పుడు గేటువద్ద కాపలా కాయుచున్నాడు. మిల్లులో మిషను వద్ద పని చేసేటప్పుడు 5 అణాల కూలి ఇచ్చేవారు. ఇప్పుడు 4 అణాలే యిస్తున్నారు. ఈ కూలివానికి దెబ్బ తగిలినపుడు మిల్లువారు వైద్యసహాయము చెయ్యలేదు. వైద్యానికి నడచి వెళ్ళేవాడు. వర్కుమెన్సు కంపెన్‌సేషన్ ఆక్టు ప్రకారము నష్ట పరిహారమైనా యివ్వలేదు. ఇప్పుడు కూలిమాత్రము తగ్గించేరు. కర్రి అబ్బాయి (కొంకుదురు) ఇతనికి ఇదే గతి పట్టినది. వీరికి మేలు కలిగేటట్లు కార్మికులు ఆందోళన చేయాలి." అని కీతంశెట్టి అప్పలస్వామిగారు తెల్పుచున్నారు.

విజయనగరం

ప్రెస్ వర్కర్సు కష్టాలు.

"స్థానికముగ 6 ముద్రణాలయలు గలవు. కనీసము 95 గురు కార్మికులు పని చేయుచున్నారు. పనివారలలో హెచ్చుమంది బాలురే; కనీసము కాంగ్రెసు ప్రభుత్వం అచ్చు కర్మాగారములకు ఫ్యాక్టరీ యాక్టు వర్తింప చేయలేదు. పనివారి హోదా నిర్ణయము లేకుండగనే, నేటి దినమున కంపోజిటర్, రేపటి దినమున బైండరు, మరుసటి దినమున ప్రెస్‌మేనుగా యజమానులు నియమించుట సహేతుకముగా లేదు.

జీతములు.

కార్మికులకు ఒక జీతము స్కేలులేదు. జీతము లిచ్చు తేదీ నిర్ణయమునులేదు. అడ్వాన్సులని కార్మికుల కిచ్చి నెలసరి జీతము లిచ్చుటయందు యజమానులు ఆలశ్యం చేయుచున్నారు.

సెలవులు.

గజిటెడ్ సెలవు దినములైనను, సెలవు లభించుట లేదు. ప్రస్తుతము ఆదివారము మధ్యాహ్నము ఒక పూట సెలవొసంగుచున్నారుగాని సాధారణముగా పని జరుగుచునే యుండును. క్యాజుయల్ లీవులు ప్రివిలేజి సెలవులు లేవు.

పని చేయు కాలము.

స్థానికముననున్న ప్రెస్‌లో పనిచేయు కాలమునకు పరిమితిలేదు. 7 గం॥ 8 గం॥ 9 గంటలు దినమునకు పనిచేయు కాలము. ఓవరుటైము పెట్టి యజమానులు కార్మికులను పని చేయించుట అలవాటు; ఓవరుటైంకు లెఖ్ఖలు లేకుండగనే పని జరుగుచుండును. బాలురు నియతము 5 గంటల ప్రకారము పని చేయవలసినదే; బాలురకు ఫ్యాక్టరీ యాక్టు ప్రకారము 5 గంటల పని అయినను లేదు. భారత దేశపు దుర్భర దారిద్ర్య ముండుటచే బాలురు సహితము వారి పొట్ట పోసుకొనుటకు కర్మాగారములందు పని చేయవలసినదేగదా,

ఆత్యవసర కోర్కెలు.

(1) యూనియన్‌ను గుర్తించుట (2) 7 వ తేది లోపు జీతములు చెల్లించుట (3) ఆదివారం జీతంపై సెలవు (4) రోజుకు 6 గంటలు పని (5) ఓవరు టైము పనికి రెట్టింపు జీతము." అని సంఘ కార్యదర్శి లక్కరాజు వెంకట్రావుగారు తెలియజేయుచున్నారు.

బెంగాల్ జూట్ సమ్మె

48 వేలు చేరారు, 13 గురు అరెస్టు

బెంగాల్‌లోని వివిధ జూట్‌మిల్లు కార్మిక సంఘాల నుండియు ప్రతినిధులు నవంబరు 26 వ తేదీని సమావేశమై, టిటాఘర్‌లో జరుగుచూ వున్న సమ్మె జనరల్ స్ట్రయికుగా మార్చి, జూట్ ఆర్డినెన్సును ఎదుర్కోవాలని తీర్మానించారు. యీ జనరల్ స్ట్రయికును నడపడానికి ఒక కేంద్ర కమిటీనికూడ ఎన్నుకొన్నారు. కార్మికుల కోర్కెలను నెరవేర్చకుండా ప్రభుత్వము వారిపట్ల చూపుచున్న నిర్లక్ష్యతను ఖండిస్తూ తీర్మానించారు. ఈ దిగువ కోరికలను ఆధారముగా తీసుకొని జనరల్ స్ట్రయికును సాగించుటకు తీర్మానించారు.

కార్మిక సమస్యలు

షరతులు:—1. కూలిని హెచ్చించుట, 2. ఆర్డినెన్సు ఫలితంగా పనిలోనుండి తొలగింపబడిన వారికి ఎలవెన్సునుఇవ్వాలి, 3. పనినుండి తొలగింపబడిన వృద్ధులకు పింఛను ఇవ్వాలి, 4. నిరుద్యోగులకు వంతుల చొప్పున పనులు చెప్పుతూ వారికి పనిలేని రోజులలో వారికి ఎలవెన్సులు ఇవ్వాలి, 5. ముడి జూట్ ధర మ॥ 1 కి 7 రూపాయలకు తక్కువ ఉండరాదు. 6. ఆర్డినెన్సుఫలితంగా ఏర్పాయి చేయబడిన "సలహా సంఘం"లో కార్మికులకు కర్షకులకు, మిల్లు యజమానులతో సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలి. అధ్యక్షుడు నిష్పక్షపాతియై ఉండాలి. 7. ట్రేడ్ యూనియన్‌లో పనిచేస్తున్నందుకు మిల్లు యజమానులచే, వేర్వేరు మిల్లులలో పనిలోనుండి తొలగింపబడిన కార్మికులందరిని పనిలోకి చేర్చుకోవాలి. ఇక ముందు తొలగించుట ఆపాలి. అవి జరిగేపక్షంలో ప్రభుత్వం, యజమానులు, చటాకాల్ మజ్దూర్ యూనియన్లనుండి సమాన సంఖ్య గల ప్రతినిధులుగల విచారణ కమిటీచే విచారణ జరగాలి, 8. జూట్ కార్మికుల స్థితి గతులను విచారించుటకు నిర్దేశితకాలంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి.

ఈ సమ్మెపనులను నిర్వర్తించడానికి 21 మందికిమించని కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసి, ఒక కార్యక్రమాన్ని తయారు చేయడానికి, కేంద్రసంఘానికి అధికారం ఇచ్చారు. సమ్మెకు విరాళాలు వసూలు చేయాల్ని, సమ్మెకు కావలసిన మిగతా ఏర్పాటులన్నీ చేయాలి.

ఈ ప్రకారం చేయడానికి స్థానిక సమ్మె కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు, వలంటీరు దళముకూడ ఏర్పాటు చేయబడుచున్నది. టిటాఘర్ కాకినాడ పూరు ఏరియాలో కమిటీలు ఏర్పడ్డాయి. మరి 5000 మంది సమ్మెలో చేరారు. యీ సమ్మె నానాటికి వ్యాపిస్తోంది. డిశంబరు 1 వ తేదీ నాటికి మొత్తం 48 వేల మంది సమ్మెను సాగిస్తున్నారు. సమ్మె చేసే ప్రాంతాలలో 144 వ సెక్షన్ అమలు జరుపబడింది. డిశంబరు 1 వ తేదీ నాటికి జనరల్ స్ట్రయికు ప్రయత్నాలను చేస్తున్నారనే నేరంపై 13 గురి కార్మికులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

కాన్పూరు

బట్టల మిల్లులో 1,500 మంది సమ్మె.

దెవిస్ బట్టల మిల్లులో ఒక కార్మికుడిని యజమానులను ఎదిరిస్తున్నాడని పనిలోనుండి తీసివేశారు. యీ విషయమై లేబరు కమీషనరు నిర్ణయించే వరకూ అతనిని పనిలో చేర్చుకొనవలసినదని సభ కోరింది. యజమానులందులకు నిరాకరించుటచే 600 మంది స్టేషన్ స్ట్రయికు నవంబరు 30 వ తేదీనుండి ప్రారంభించారు. వారితోపాటు నైట్ షిఫ్టు కూలీలు 900 మంది సమ్మెలో కలిశారు. మిల్లు గేటులకు ¼ మైలు దూరములోపున 5 గురు కలిసి ఊరేగింపులుగాని, సభలుగాని జరుపరాదని నిషేధిస్తూ ప్రభుత్వాధికారులు 144 వ సెక్షన్ జారీ చేశారు. దెవిస్ మిల్లువద్ద పికెటింగు జరుగుతోంది.

మధుర

పి. జీవానందంగారిపై కేసు

పశుమలై మిల్లు సమ్మె సందర్భములో అరెస్టు చేయబడిన కామ్రేడ్ పి. జీవానందం గారిపై, అక్రమ సంఘ సభ్యుడనియు, దొమ్మీ చేశాడనియు అరెస్టుచేయబడిన వారిద్దరి విడుదల చేయుటకు ప్రయత్నించాడని నేరం ఆరోపించబడినవి. వీరి కేసును మధుర నుండి ట్రాన్స్‌ఫర్ చేయవలసిందని పిటీషన్ పెట్టితే హైకోర్టులో కొట్టివేశారు.

జమ్షెడ్పూర్

సమ్మెదారుల అరెస్టు

ఇండియన్ కేబిల్ కంపెనీలో సమ్మెజరుగుతోంది. యజమానులు కారులో కొందరిని తీసుకొని వెళ్ళుచుండగా పికెటర్లు కారును చుట్టవేశారు. పోలీసులు కొందరిని అరెస్టు చేశారు. 144 సెక్షన్ జారీ చేసి సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

అహమ్మదాబాదు

ప్రెస్ పికెటర్లకు శిక్ష

అహమ్మదాబాదులో అరెస్టు చేయబడ్డ 125 మంది ప్రెస్ కార్మికులలో 8 మందికి 25 రూపాయల జుల్మానా చెల్లించుట గాని, 40 రోజులు అయినా గాని శిక్షగా విధించారు.

జమీందారీ ఎంక్వయిరీ కమిటీ రిపోర్టు

★ భూమికి యజమాని రైతే
★ జమీందారు శిస్తు వసూలుచేసే ఏజంటు మాత్రమే
★ పెర్మనెంట్ సెటిల్‌మెంటుకు పూర్వపు రేట్లే న్యాయం
★ అడవులు, పోరంబోకులు వగైరా ప్రజలవే

28-11-38 వ తేదీని మదరాసు ప్రభుత్వ జమీందారీ విచారణ కమిటీవారు తమ నివేదిక ను ఎసెంబ్లీ సభ్యుల కందజేశారు.

దీన్ని పరిశీలించుటకు 20-1-1939 వ తేదీ వరకు గడువు కావలెనని కమిటీ అధ్యక్షులైన ప్రకాశం పంతులుగారు కోరగా, స్పీకర్ బులుసు సాంబమూర్తిగారు అంగీకరించారు.

కమిటీలో సభ్యులైన 1. మీర్జాపురం రాజా 2. వి. రంగస్వామి అయ్యంగార్ 3. మహబూబ్ అలీబేగ్ 4. వి. నారాయణ స్వామి నాయుడుగార్లు మిగిలిన అయిదుగురి సభ్యుల అభిప్రాయముతో ఏకీభవించక, ప్రత్యేకాభిప్రాయాలు తెలియజేశారు.

భూమికి యజమాని ఎవరు?

విచారణ కమిటీవారు తమ నివేదికలో యీ క్రింది విధంగా వ్రాశారు:—

ఉభయ పక్షం తరఫున మా ఎదుట ఈయబడిన సాక్ష్యాన్ని మేము చక్కగా చర్చించి, ఒక్కొక్క అంశాన్ని గురించి ఈ క్రింది నిశ్చితాభిప్రాయాలకు వచ్చాము.

మా ఎదుట ఈయబడిన సాక్ష్యాన్ని బట్టి, తెలియచేయబడిన సంగతుల్ని బట్టి, సూచింపబడ్డ న్యాయశాస్త్ర నియమాల్ని బట్టి, భూమికి యజమాని రైతే, అని మా నిశ్చితాభిప్రాయం. జమీందారుకు దానిపై హక్కులేదు. రయితే (జిరాయితీ) భూమిని కలిగి ఉండడానికి అతనికి హక్కుంది. ఎందువల్లనంటే, ఎస్టేట్సు ల్యాండ్ యొక్క నాలుగవ సెక్షనును బట్టి, దేశం యొక్క సాంప్రదాయాల్ని బట్టి, జమీందారు పన్ను వసూలు చేసే ఒక వ్యక్తి మాత్రమే. ప్రీవీకౌన్సిల్ కూడా ఈ అభిప్రాయమే యిచ్చింది. రయితీ భూముల్ని స్వాధీనం చేసికో కూడదని ప్రీవీకౌన్సిల్ యొక్క తీర్పు. ప్రయివేటు భూములకు మాత్రమే జమీందారు యజమాని. 1802 వ సంవత్సరంలో అమలు పరచబడిన పెర్మనెంటు సెటిల్మెంట్ వాల్సు ప్రకారం, తరిమిలాను ప్యాస్ చేయబడిన వాల్సును బట్టి నాల్గవ సెక్షనును గురించి ఈయబడిన పై అభిప్రాయము సరియైనదే.

రైతు — జమీందారు

రైత్వారీ రైతుల మాదిరిగానే, జమీన్ రైతులకు తమ సొంత రైతీ భూములపై సర్వాధికారములు ఉండాలి. జమీందారుకు శిస్తు మాత్రం చెల్లిస్తూ ఉండాలి. ఎందువల్లనంటే, అతను గవర్నమెంటు తరఫున శిస్తులు వసూలు చేయవలసిన ఏజంటు కాబట్టి. రైతు తన భూమిని సొంతంగా ఉంచుకోవచ్చు: అమ్ముకోవచ్చు: ఇతరులకు దానం చేయవచ్చు. శిస్తు మాత్రం జమీందారుకి చెల్లిస్తే చాలు. శిస్తు, అంటే పెర్మనెంట్ సెటిల్మెంటు నాటికి శాశ్వతంగా నిర్ణయింపబడిన మొత్తం.

అవిధంగా పెర్మనెంట్ సెటిల్మెంటులో చెప్పబడిన ఎస్టేట్లన్నింటికీ వర్తించేలాగు కొత్తగా "లాండ్ రివెన్యూ బిల్లు" ఒకదాన్ని శాసన సభలలో ప్యాస్ చేయవలసి యుంది. రైతు యొక్క—జమీందారు యొక్క హక్కులు స్పష్టంగా సృష్టీకరిస్తూ బిల్లులో కొన్ని సెక్షన్లు చేర్చడాలి.

సరియైన, న్యాయమైన శిస్తు ఏది?

పెర్మనెంట్ సెటిల్మెంటుకు ముందు సంవత్సరం శాశ్వతంగా నిర్ణయింపబడిన శిస్తుమొత్తమే సరియైనట్టిది, న్యాయమైనట్టిది అని మా నిశ్చితాభిప్రాయం. దీన్ని చెల్లించడానికే రైతు బాధ్యుడై యుండాలి. న్యాయశాస్త్ర సంబంధాన్ని గురించి మేము సాకల్యంగా చర్చించిన తరువాతనే ఈ నిర్ణయానికి వచ్చాము.

పెర్మనెంట్ సెటిల్మెంటు జరిగి నప్పుడు ఆ నిబంధనలు తయారు చేసినవారు జమీందారు రైతు చెల్లించవలసిన మొత్తానికి "ల్యాండు రివెన్యూ" అని వ్రాయడానికి బదులు "రెంట్" (మక్తా) అని పొరపాటున వ్రాశారు. అప్పుడు శాశ్వతంగా నిర్ణయింపబడినది "ల్యాండ్ రివెన్యూ" మాత్రమేగాని మరొకటి కాదు. ఈ "ల్యాండ్ రివెన్యూ" శాశ్వతంగా నిర్ణయించడానికి ముందు, రైతు పొలంలో పండిన పంటలో ఎన్నో వంతు ప్రభుత్వానికి చెల్లించవలసియుంటుందో, అది సెటిల్మెంటు కమిటీ వారు నిర్ధారణ చేశారు. రైతులకు పండిన మొత్తం పంటలో సగం భాగం వరకూ కూడా ప్రభుత్వానికి చెల్లించి తీరవలసిందేనని కొన్ని సందర్భాలలో నిర్ధారణ చేసినమాట వాస్తవమే. కాని, యిది అన్ని ఎస్టేట్లలోనూ వర్తించదు. ప్రభుత్వానికి జమీందారు చూపించిన రాజభక్తి యొక్క పరిమాణాన్ని బట్టి "లాండ్ రివెన్యూ" కూడా మారేది. హిందూ రాజుల కాలంలో, రైతుయొక్క మొత్తం పంటలో పదో వంతు మాత్రమే ప్రభుత్వం వసూలు చేసేది. దరిమిలాను అది ఆరో వంతుకు మార్పు బడింది. మహమ్మదీయ రాజుల కాలంలో, పంటలో సగం కొంత కాలం. మూడో వంతు కొంత కాలం పన్ను చెల్లించవలసి యుండేది. బ్రిటిషు యుగంలో, పెర్మనెంటు సెటిల్మెంటుకు పూర్వం, యీ రేటు మాటి మాటికీ మార్పు బడుతూ వచ్చేది. ఇట్టి మార్పులు, ఎక్కువ తక్కువలు, లేకుండా చేయడానికే ప్రభుత్వం శాశ్వతంగా రైతు భరించ గలిగే తక్కువ భాగాన్ని నిర్ణయించుటకు పూనుకొంది. కాని అన్ని ఎస్టేట్లలోనూ ఒకే మాదిరిగా రేట్లు నిర్ణయించలేదు. ప్రభుత్వం పట్ల జమీందారు ఎంత యెక్కువ రాజభక్తితో మెలిగియుంటే, "ల్యాండ్ రివెన్యూ" అంత తక్కువగా నిర్ధారణ చేయబడింది. ఉదా. ఉదయార్పాళయం ఎస్టేటు, దీని జమీందారు ఏటేటా ప్రభుత్వానికి చెల్లించవలసిన పేష్కష్ మొత్తం 600 రూపా యలు మాత్రమేనని నిర్ణయింపబడింది. ఇంత తక్కువ మొత్తం మరెక్కడా లేదని మా విశ్వాసం. వెంకటగిరి, కాళహస్తి, కార్వేటినగర్, మొదలైన జమీందారీలకో పేష్కష్ మొత్తం ఆదాయాన్ని బట్టి నిర్ణయించబడలేదు. ఈ జమీందార్లు యుద్ధాలలో ప్రభుత్వానికి సహాయం చేస్తూ, సామంతరాజుల హోదాలో ఉండేవారు. వీరు చేసే సహాయాన్ని బట్టే పేష్కష్ కూడా నిర్ణయించారు.

సాక్ష్యం

పలువురు సాక్షులు మా యెదుట యిచ్చిన సాక్ష్యాన్ని ఓపికతో విన్నాము. మా అభిప్రాయాల్ని తెలియజేసే విషయంలోను, మేము పెర్మనెంట్ సెటిల్మెంటు విధానానికి ఒక్క అడుగు కూడా అతిక్రమించి వెళ్ళలేము. సాక్ష్యం యిచ్చిన వారిలో కొందరు రైతులు. పంటలో ఆరో వంతు వసూలు చేస్తే మంచిదని సూచించారు. మరికొందరు వేర్వేరు రేట్లు సూచించారు. చేరువలో ఉన్న గవర్నమెంటు భూముల్లో ఏ రేటు ఉన్నదో ఆ రేటే జమీందారీ రైతులకు కూడా వర్తింప చేయాలని మరి కొందరన్నారు. కాని, పెర్మనెంట్ సెటిల్మెంటు ప్రకారం రైతుల కీయబడిన హక్కులేవో వీరికి తెలియక పై మాదిరి సూచనలన్నీ యిచ్చారు. అనేక సంవత్సరాలు గడిచాయి గనుక, "ల్యాండ్ రివెన్యూ" మొత్తం (అనగా, శిస్తు మొత్తం) శాశ్వతంగా నిర్ణయించబడిన సంగతే మరచిపోయారు. పైగా, పెద్దరేట్లు చెల్లించవలసిన బాధ్యత తమమీద ఉన్న దేమో నని వారు తలుస్తున్నారు. కాబట్టి, రైతులు తమ హక్కులేవో, బాధ్యతలేవో సరిగా తెలుసుకొనలేక గవర్నమెంటు రేట్లతో సమానమైన రేట్లు కావాలని అడుగుతున్నారు. పూర్తిగా నిరాశ చెంది వారా విధంగా అడుగుతున్నారు. ఎందువల్లనంటే, తామెంత ఆందోళన చేస్తున్నప్పటికీ, రైతు మాటవిని అతనికి రక్షణ కలిగించే దాత ఎవరూ కనపడలేదు. కాబట్టి, వీరు తమ సాక్ష్యంలో చెప్పిన అభిప్రాయాలు సరియైనవి అనిగాని పరిశీలన చేసి యిచ్చినవి అనిగాని మనం తలచకూడదు.

ఈ విధంగా, ప్రతి ఎస్టేటులోనూ గవర్నమెంటు, రైతు యొక్క సత్తాను బట్టి శిస్తు మొత్తం నిర్ణయించింది. ఆ మొత్తమే శాశ్వతంగా రైతు చెల్లించవలసిన మొత్తం అని ప్రభుత్వం ప్రకటించింది. పెర్మనెంట్ సెటిల్మెంటుకు ముందు సంవత్సరం విధించబడిన "ల్యాండ్ రివెన్యూ" మొత్తమే నేను కూడా న్యాయమైనట్టి, సరియైనట్టి "ల్యాండ్ రివెన్యూ" (శిస్తు) మొత్తమని మా నిశ్చితాభిప్రాయం.

పెర్మనెంట్ సెటిల్మెంటు (1802)కి ముందు సంవత్సరంలో శాశ్వతముగా నిర్ణయింపబడిన శిస్తు రేట్లు తెలుసుకోవడానికి నాలుగు మార్గాలున్నాయి:

1. పాత రెవెన్యూ రికార్డులలో నుండి [illegible] —[illegible]— కార్వేటినగర్—రామ్నాడ్ మొదలైన ఎస్టేట్లలో [illegible] రేట్లు [illegible]. పెర్మనెంట్ సెటిల్మెంటు దరిమిలాను సర్వే చేయబడిన ఇట్టి ఎస్టేట్లలోనే యీ పద్ధతి సాధ్యం అవుతుంది. పెర్మనెంట్ సెటిల్మెంటు నాటి ఎస్టేటు ఆదాయాన్ని దరిమిలా సర్వే లెక్కల ప్రకారం [illegible] భూమి [illegible] శిస్తు రేట్లు నిర్ణయించవచ్చు.

2. హవేలీ భూములు. అవి పిలువబడే ఎస్టేట్లు కొన్ని ఉన్నాయి. పెర్మనెంటు సెటిల్మెంటు నాటికి అవి ప్రభుత్వానికి చెందిన క్రౌన్ ల్యాండ్సు. అప్పుడే అవి ఎస్టేట్లుగా మార్పబడ్డాయి. వేలంవేసి, నిర్ణీతమైన మొత్తాలకు జమీందార్లకు స్వాధీనం చేయబడ్డాయి. వీటిలో శిస్తు రేట్లు నిర్ణయించుట మిక్కిలి సులభం. ఎందువల్లనంటే, పెర్మనెంట్ సెటిల్మెంటు నాటికి ఆ హవేలీల వల్ల వసూలయ్యే గవర్నమెంటు రేట్లు ఏవో అవే యిప్పుడు కూడా స్థిరం చేయవచ్చు.

3. కొన్ని ఎస్టేట్లలో, శిస్తు రేట్లను సంబంధించిన అసలు లెక్కలు జాగ్రత్త చేసే అలవాటు ఉంది. వాటిని బట్టి 1802 వ సంవత్సరం నాటికి ఏ రేట్లు ఉండేవో అవే యికముందు కూడా అమల్లో ఉండేటట్లు స్థిరపరచవచ్చు. రామ్నాడ్ జిల్లా కలెక్టర్లు అట్టి అమరకం లెక్కల్ని మాకు సప్లయి చేశారు.

4. ఒక్కొక్క తాలూకాలో, కొన్ని ప్రత్యేక ముఠాల గ్రామాలకు వెళ్ళి, ఆ గ్రామాలలో సర్వ సాధారణంగా ఉండే తరముల భూములు కొన్ని తీసుకోవాలి. అట్టి భూములన్నింటినీ శాస్త్ర పద్ధతుల్ని బట్టి సర్వే చేయాలి. అట్టి భూముల్లో యకరానికి ఎంత పంట పండుతుందో పరిశోధనవల్ల గాని, లోగట్టాల వల్ల గాని, తెలుసుకోవాలి. ఈ పంట మొత్తంలో ఎన్నో భాగం గవర్నమెంటుకు జమీందారూ, జమీందారుకు రైతూ, చెల్లించాలో నిర్ణయించవచ్చు. పెర్మనెంట్ సెటిల్మెంటు నాటికి అమల్లో ఉన్న ధరలను బట్టి ఆ పంట భాగానికి విలువ కట్టాలి.

పెర్మనెంట్ సెటిల్మెంటుకు పూర్వంగాని, దరిమిలానుగాని, ప్రతి జమీందారీలోను నిర్వహణ భాగుపడుటచే యిప్పటి ఆదాయం పెర్మనెంటు సెటిల్మెంటుకు పూర్వంకన్న ఏ మాత్రం తక్కువ కాదు. కాబట్టి ఈ ఆదాయాన్ని ఆధారంగా చేసుకొని నాల్గవ పద్ధతి ద్వారా నిర్ణయించిన శిస్తు రేట్లు పూర్వపు రేట్లకంటె ఎక్కువగా ఉండి తీరవాయి. తప్పదు. అందువల్ల, జమీందార్ల దృష్టిలో యీ రేట్లు ఒక విధంగా తమకు అనుకూలంగానే ఉంటాయి. పెర్మనెంటు సెటిల్మెంటుకు పూర్వం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], శాస్త్రీయమైనవి కావు.

ఇక మూడో పద్ధతి ప్రకారం శిస్తు రేట్లు [illegible]. పెర్మనెంట్ సెటిల్మెంటు [illegible] దానికి [illegible] ప్రత్యేకంగా [illegible] ఉన్నాయి. వారు యిప్పటి కప్పుడు [illegible] చేసి ఉంచుకొనేవారు. ఆ లెక్కలే యిప్పటికీ కొందరు జమీందార్ల దగ్గర ఉన్నాయి.

శిస్తు రేట్లు.

1802 లో శాశ్వతంగా నిర్ణయించబడిన రేటు ప్రకారమే జమీందార్లు నేటివరకూ ప్రభుత్వానికి పేష్కష్ చెల్లిస్తున్నారు. ఒకే విధంగా, రైతు జమీందారుకు చెల్లించవలసిన శిస్తు రేట్లు కూడా శాశ్వతంగా ఉండాలి. ఎవరూ అవి మార్చడానికి వీల్లేదు. ఈ శిస్తు రేట్లను జమీందారు మాటిమాటికీ హెచ్చించడం వల్ల పెర్మనెంట్ సెటిల్మెంటు నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్తున్నారు. తన సొంత భూమిని రైతులకు ఇచ్చే విషయంలో, ఎగ్రిమెంటు షరతులకు లోబడి శిస్తు రేట్లను హెచ్చించడంలో తప్పు లేదు. కాని, పెర్మనెంటు సెటిల్మెంటు అలాంటిది కాదు. పెర్మనెంట్ సెటిల్మెంటు క్రిందికి వచ్చిన భూములన్నీ రైతులవిగాని, జమీందారువి కావు. రైతు తాను చెల్లించవలసిన శిస్తు ఎంతో శాశ్వతంగా, మార్చడానికి వీల్లేకుండా, నిర్ణయించ బడుటకు రైతుకీ-ప్రభుత్వానికీ మధ్య ఎగ్రిమెంటు జరిగింది. ఆ విధంగా శిస్తు మొత్తం నిర్ణయించబడ్డాక, దాన్ని వసూలు చేసే హక్కు జమీందారు కీయబడింది. పెర్మనెంట్ సెటిల్మెంటులో నిర్ణయింపబడ్డ రేటు ప్రకారమే జమీందారు రైతులవద్ద శిస్తు వసూలు చేయడానికి ఒప్పుకున్నారు. ఆ విధంగా సనదులలోను, కబూలియతులలోనూ ప్రభుత్వానికి వ్రాసి యిచ్చారు. కాబట్టి, శిస్తులు హెచ్చించడానికి జమీందారుకు యెట్టి హక్కులేదు. హెచ్చిస్తే, ఒడంబడికను భగ్నం చేస్తున్నాడని అర్థం. కాబట్టి, జమీందారుకూ—రైతుకూ ఏవిధమైన ఒడంబడికలు జరగలేదు. ప్రభుత్వానికీ-జమీందారుకూ మాత్రమే జరిగాయి.

రెమిషన్ హక్కు

రైతు లోపంవల్ల కాకుండా, యితర కారణాలవల్ల పంటలు పాడైనప్పుడు రైతుకు రెమిషన్ పొందే హక్కు ఉంది. దీన్ని బిల్లులో శాసనబద్ధం చేయాలి.

ప్రభుత్వ ఉపసంఘం

ఒక్కొక్క ఎస్టేటులో ఎంతెంత రేటు చొప్పున శిస్తులు వసూలు చేయాలో నిర్ణయించడము మా కమిటీవంటి కమిటీకి అసాధ్యమైన పని. సామాన్య సూత్రాల్ని మాత్రము మేము తెలియజేయ గలిగాము. రెండు శాసన సభల చేత నియమింపబడే ఒక ప్రభుత్వోప సంఘం యీపనికి పూనుకోవలసి యుంది.

మాచే సూచించబడిన నాలుగు పద్ధతుల్నీ యీ కమిటీ చక్కగా పరిశీలించి, ఏ పద్ధతిని ఏ ఎస్టేటులో అవలంబిస్తే సరియైన శిస్తురేట్లు నిర్ణయించి, ఆ ప్రకారం లెక్కలు తయారుచేయాలి. లేదా మరేదైనా పద్ధతితోనైనా, అది అయినా అవలంబించ వచ్చు.

అడవులు, చేపలు.

అడవుల విషయంలోను, చేపల విషయంలోను, ఇప్పటివిధానాన్ని పూర్తిగా మార్పుచేయాలి. అడవులు, చేపలు, చేసే అభివృద్ధి జమీందార్లకే చెందాలని మా దృఢ విశ్వాసం. రైతు జమీందారుకి ఎంత మొత్తం బాకీ ఉన్నారో, అంతవరకు సరిపడే విలువగల ఆస్తిని మాత్రమే జప్తు చేయవలెగాని, అమ్మకం గాని చేయవచ్చు. జమీందారుకు చెల్లించవలసిన శిస్తు బకాయీలకు పైగా రైతును పంపించి వేయరాదు. బకాయి రాబట్టుకోవడానికి పంటమీద "ఫస్ట్ ఛార్జి" జమీందారుదే. ఇదే విధంగా జమీందారు గవర్నమెంటుకి చెల్లించవలసిన "పేష్కష్" కూడా రాబట్టుకోవడానికి నిబంధనలు విధించాలి. అవి చాలా సులభమైనట్టివి, ఖర్చు తక్కువగా ఉండేవీ అయి ఉండాలి.

పట్టా, ముచ్చిలికాలు

పెర్మనెంట్ సెటిల్మెంటు నాటికి నిర్ణయింపబడిన శిస్తురేట్లే సరియైనవి, న్యాయమైనవి, కాబట్టి ఆరేట్లే శాశ్వతంగా చెల్లించవలసి యుంటుందని స్పష్టంగా తెలియజేస్తూ దాని ప్రకారం, ఏ భూమివల్ల ఎంతెంత సొమ్ము వసూలు కావాలో రైతుకు ఈయబడే పట్టాలో స్పష్టీకరించబడాలి. ఇట్టి శాశ్వతపట్టాలు ప్రతి రైతుకి జమీందారు విధిగా యిచ్చితీరాలి. అదే విధంగా రైతు శాశ్వత ముచ్చిలకా ఇయ్యాలి. జమీందారుకీ—రైతుకీ మధ్య చేసుకున్న అగ్రిమెంట్లే యీ పట్టా, ముచ్చిలకాలు.

అట్టి భూములన్నింటికీ పెర్మనెంటు పట్టాలు యిస్తూ, కొత్తగా అనేక బంజరు భూములపై వ్యవసాయం ప్రారంభించ బడింది కాబట్టి అట్టి భూములకు రేట్లు నిర్ణయించి శాశ్వత పట్టాలు ఈయాలి. ఈరేట్లు ఎంతెంతో లెక్కకట్టి నిర్ణయించడానికి ఒక సెటిల్మెంటు ఆఫీసర్‌నిగాని, కమిటీనిగాని, నియమించవలసి యుంది. విజయనగరం, పిఠాపురం, బొబ్బిలి, రామ్నాడ్, కార్వేటినగర్ మొదలైన ఎస్టేట్లలో మేము శిస్తు రేట్లు ఏవిధంగా నిర్ణయించామో తెలియజేస్తూ సెటిల్మెంటు కమిటీవారికి కొన్ని ఉత్తరువులు కూడా ఈయవలసి యుంటుంది.

శిస్తు వసూళ్ళు.

ఈ విధంగా నిర్ణయించబడే శిస్తు మొత్తాలు రైతు వద్ద అతి సులభంగాను, త్వరత్వరగాను, వసూలవుతాయని మా దృఢ విశ్వాసం. ఎందువల్ల నంటే, పెర్మనెంట్ సెటిల్మెంటుగా నిర్ణయించబడే శిస్తు రేట్లు రైతు లందరికీ అందుబాటులో ఉండేటంత తక్కువగా ఉంటాయి. అప్పుడు రైతు అబద్ధపు కారణాలు చెప్పి శిస్తు చెల్లించడం ఎగగొట్టడు. తాను దున్నిన భూమి తన సొంత ఆస్థి అనే దృష్టి అతనిలో ఉత్సాహము యిస్తుంది. ఇంతేకాదు, రేట్లు శాశ్వతంగా నిర్ణయించబడితే, రైతుకీ—జమీందారుకీ మధ్య కోర్టు వ్యవహారాలేవి ఉండనవసరం లేదు. ప్రతి విషయానికీ ఒక స్థిరత్వం ఏర్పడుతుంది. దేశం అభివృద్ధి చెందడానికి, ధన ధాన్యాలతో తులతూగడానికి సావకాశం కలుగుతుంది. పెర్మనెంట్ సెటిల్మెంటును అమల్లోకి తీసుకవచ్చిన సర్-జాన్-షోర్, లార్డ్‌కారన్వాలిస్,ల ఆశలు సఫలం అవుతాయి.

శాసనం యొక్క ఆవశ్యకత,

కొత్తగా ప్రవేశపెట్టబడే శాసనం ఏ విధంగా ఉండాలో ఇప్పుడు మేము సూచిస్తాం. మొట్టమొదట శాసనం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ కొన్ని అంశాలను వెల్లడి చేయాలి, పెర్మనెంట్ సెటిల్మెంటుకి పూర్వం చేసి పరిస్థితి ఏ విధంగా ఉండేదో, పెర్మనెంట్ సెటిల్మెంటు యొక్క ఉద్దేశ్యం, అర్థం, ఏమో; అప్పుడు శాశ్వతంగా నిర్ణయింపబడిన శిస్తు రేట్లను జమీందార్లు దరిమిలాను ఏ విధంగా మాటిమాటికీ హెచ్చిస్తూ ఒడంబడిక షరతుల్ని భగ్నం చేస్తూ వచ్చారో; రైతుల హక్కుల్ని గురించీ—జమీందార్ల బాధ్యతల్ని గురించీ కోర్టులలో ఈయబడిన తీర్పులవల్ల, తప్పుడు శాసనాల వల్ల ఏ విధంగా పొరపాటు అభిప్రాయాలకు తావు ఏర్పడిందో; గత 138 సంవత్సరాల నుంచి శాసన విరుద్ధంగా చేయబడిన అక్రమ వసూళ్ళతో రైతు ఏ విధంగా నాశనం అయాడో; దీన్ని గ్రహించి మేము ఏ విధంగా యదార్థ పరిస్థితుల కనుగుణ్యమైన నిర్ణయాలకు రాగలిగామో; ఏ విధంగా జమీందార్లు పెర్మనెంట్ సెటిల్మెంటు ఒడంబడికలో ఒక భాగాన్ని మాత్రమే (అంటే ఎల్లప్పుడూ ఒకే పేష్కష్ మొత్తం చెల్లించడం) ఆచరణలో పెడుతూవచ్చారో; సరియైనట్టి, న్యాయమైనట్టి, శిస్తు రేటు అంటే 1802 లో శాశ్వతంగా నిర్ణయింపబడి నేటివరకూ, మార్పులేకుండా, వసూలు చేయవలసిన రేటే, అని నిర్వచనం చేయవలసిన అగత్యం ఎందుకు వచ్చిందో; యీ వివరాలన్నీ తెలియజేస్తూ శాసనంలో ఉపోద్ఘాతంగా వ్రాయాలి.

కొత్తగా ప్రవేశ పెట్టబడే యీ "మదరాసు టెనెన్సీ ల్యాండ్ రెవెన్యూ బిల్లు" పెర్మనెంట్ సెటిల్మెంటు ప్రకారం యేర్పడ్డ ఎస్టేట్లకు మాత్రమే వర్తిస్తుందనీ, రైత్వారీ రైతులకు గాని, ఈనాం రైతులకు గాని, యితర రైతులకు గాని యిది వర్తించదని స్పష్టంగా తెలియజేయాలి. కొత్త శాసనంలో "ల్యాండ్ హోల్డరు" (జమీందారు) అనే శబ్దం క్రిందికి వచ్చే వ్యక్తుల ఎస్టేట్లలో మాత్రమే యీ బిల్లు వర్తిస్తుంది.

పైన చెప్పిన వివరాలన్నీ ఉపోద్ఘాతంలో పేర్కొన్న తర్వాత, పెర్మనెంట్ సెటిల్మెంటు రెగ్యులేషన్‌ని అనుసరించీ, పట్టా నిబంధనల్ని అనుసరించీ, శాసనం తయారు చేయాలి. 50 కి మించకుండా రూల్సు, సెక్షన్ల రూపంలో, ఉండాలి. శిస్తు వసూలుకు సంబంధించిన నిబంధనలన్నీ 1802 వ సంవత్సరపు 28 వ రెగ్యులేషన్‌ని బట్టి ఉండాలి. ప్రధాన సూత్రాలు నిబంధనలు, పెర్మనెంట్ సెటిల్మెంటు రెగ్యులేషన్‌లో మాదిరి గానే ఉండాలి. 1802 వ సంవత్సరపు 28 వ రెగ్యులేషన్ వంటిదే మరొక రెగ్యులేషన్, నేటి పరిస్థితులకను గుణ్యాంగా, స్థిరపరచాలి. జప్తులకు, వేలాలకు సంబంధించిన విధానం అంతా ఆ రెగ్యులేషన్‌లో ఉంది.

నీటి సప్లయి

భూమికి రైతు ఏవిధంగా యజమానియో అదే విధంగా నీటి సప్లయి మీద, జలాధారముల మీద అతని హక్కు స్వతస్సిద్ధమైనది, ఇతరుల వల్ల సంక్రమించినది కాదు, ఎట్టి ఒడంబడికల వల్ల రైతు దీన్ని జమీందారు వద్ద పొంది యుండలేదు. భూమికి రైతు యజమాని అయిఉన్నప్పుడు నీటి హక్కుకూడా అతని భుక్తంలో ఉండి తీరాలి. శిస్తు చెల్లించే విషయంలోగాని, నీటి సప్లయి విషయంలోగాని, అతనికీ జమీందారుకు ఎట్టి ఒడంబడికలు లేవు. ఈ సూత్రాన్నే ఆధారంగా చేసుకొని, కొత్త శాసనంలో ఉభయ పార్టీల యొక్క హక్కులు బాధ్యతలు స్పష్టీకరింపబడాలి.

నీటి సప్లయి విషయంలో, జమీందారుకి ఇతర రైతుల కంటె ఏ విధంగాను అధికమైన హక్కులేదు. తన ఎస్టేటులో సొంత సేరీలేయినా ఉంటే, ఇతర గ్రామస్థులతో సరిసమానమైన నీటి సప్లయి పొందుటకు జమీందారు అర్హతను కలిగియుంటాడు.

జలాధారముల విషయములో, యిప్పటి ఎస్టేట్సు ల్యాండ్ ఆక్టు యొక్క అధ్యాయాన్ని పూర్తిగా సవరించాలి. అప్పుడే, గందరగోళానికి కారణమయ్యే రూల్సు అన్నీ పోతాయి. జలాధారములను ఎల్లప్పుడూ సరియైన స్థితిలో ఉంచడానికి జమీందారు ఏ విధంగా బాధ్యుడై ఉన్నాడో తెలియజేస్తూ, సులభమైన నిబంధనలు కొన్నింటిని వాటిస్థానే చేర్చాలి. ఈ విషయములో జమీందారు తన బాధ్యతను గుర్తించకుండా ఉన్నట్లయితే, ప్రభుత్వమే సాధ్యమైనంత త్వరలో దీనికి పూనుకోవాలి. జమీందారు యొక్క సొంత ఖర్చుపై జలాధారముల రిపేర్లు చేయించడానికి ప్రభుత్వమే అధికారం కలిగియుంటుంది. ఆ ధనాన్ని ప్రభుత్వం పేష్కష్‌తోబాటు అదనంగా జమీందారు వద్ద వసూలు చేయవచ్చు. పరిస్థితులు అనుకూలంగా ఉంటే, ఇరిగేషన్ ఫండ్ ఒకదాన్ని ఏర్పాటు చేయవచ్చు. పాత జలాధారములను బాగు చేయించడానికి, కొత్తవాటిని నిర్మించడానికి, ఎంత ఖర్చు అవుతుందో అంతా యీ ఫండులో నుంచి తీసుకోవచ్చు. జమీందారు వద్ద వసూలు చేయబడే ధనంలో యీ ఇరిగేషన్ ఫండు ఒక భాగం అన్నమాట.

జమీందారు తన బాధ్యతకు విరుద్ధంగా, నీటి వసతుల విషయంలో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే, ప్రభుత్వమే స్వయంగా పాతవాటిని బాగుచేయించడానికి గాని, కొత్తవాటిని తవ్వించడానికి గాని, అధికారం కలిగియుంటుంది.

సర్వే.

ఖర్చులు భరించదగినవి అయినట్లయితే, ప్రతి ఎస్టేటు విధిగా సర్వే చేయబడాలి. కొంత ఖర్చు జమీందారు, కొంత ప్రభుత్వం, భరించాలి. సర్వే విషయంలో రైతుమీద ఏ విధంగాను భారం మోపకూడదు. కొత్త శాసనంలో యీ విషయం స్పష్టంగా వ్రాయబడాలి.

అదనపు వసూళ్ళు.

న్యాయశాస్త్ర గ్రంధాలన్నింటిలోను, అక్రమ వసూళ్ల నిషేధించ బడుతున్నాయి. కాని, తెలుసుకోలేనట్టి, కంటికి కనపడనట్టి, అక్రమ వసూళ్ళు ఎన్నో అమల్లో ఉన్నాయి. వాటివల్ల రైతు చాలా పీడించబడుతున్నాడు. మేము తీసుకున్న సాక్ష్యం అంతటిలోనూ ఒక్క-జమీందారు మాత్రమే తాను అక్రమ వసూళ్లు చేస్తున్నట్టు అంగీకరించాడు. నేటికి కూడా అట్టి అక్రమ వసూళ్లు నిరాఘాటంగా వ్యాపించి పోయి ఉన్నాయి. ఈ విషయంలో మాకు అనుమానం ఏ మాత్రములేదు. అట్టి వసూళ్ళు యిక జరగకుండా అరికట్టడానికి, కొత్త శాసనంలో వాటికి శిక్షలు నిర్ణయించాలి.

అడవులు, పుంతలు, పోరంబోకులు వగైరా.

- రైతు భూమికి యజమాని గనుకను, జమీందారుకు శిస్తు వసూలుచేసే అధికారం మాత్రమే

ఉన్నందువల్లను, ప్రకృతి సౌకర్యాలన్నీ అనుభవించడానికి రైతు హక్కు కలిగియుంటాడు. పశువుల్ని మేపుకోడానికి, పొలాలకు వచ్చి మొలిచిన కట్టెలు మొదలైనవి తెచ్చుకోవడానికి, రైతుకు హక్కు ఉంది. ఈ హక్కు అతనికి స్వతస్సిద్ధమైనట్టిది. అనేక శతాబ్దాల నుంచి వంశపారంపర్యంగా దీన్ని రైతు అనుభవిస్తున్నాడు; కొత్తగా సంక్రమించింది కాదు. అంతేకాదు, కాలువలు, కొండలు, అడవులు పోరంబోకులు—యివన్నీ నానా రైతుల స్వత్వాన్ని సూచించే హక్కు ఉన్నది; జమీందారుల సంస్థానాలు ఏర్పడిన నాటికి, అనాదిగా సంక్రమించి, అటుపైనా, అతని తాత ముత్తాతలు వాటిని అనుభవిస్తున్నారు.

పోరంబోకులు

1884 వ సంవత్సరంలో "ప్రొప్రయిటరీ పోరంబోకు" అనే శీర్షిక క్రింద వ్రాయబడిన ఫాస్టర్ గారి వ్యాసాన్ని ప్రభుత్వం వారు పరిశీలించి, దాన్ని ఆధారంగా చేసుకొన్న ఉత్తరువులు యిచ్చారు.

ఆ ఉత్తరువులలో రెండవ పేరాగ్రాఫ్ యీ క్రింది విధంగా ఉంది.

"పోరంబోకులు ప్రభుత్వానివి కాని, జమీందారువి కాని, రైతుకు వీటి మీద సామూహిక హక్కులున్నాయి అంటూ ఫాస్టర్ గారు వ్రాసిన వ్యాసానికి ఉపోద్ఘాతం 1882 వ సెప్టెంబరులో ప్రభుత్వానికి చేరింది. అవ్యాసాన్ని పూర్తి చేయవలసిందని ప్రభుత్వం వారు ఫాస్టర్ గారిని నియమిస్తూ, 14-9-1882 వ తేదీని 983 వ జి. ఓ. ను. ప్యాస్ చేశారు. 17-3-1883 వరకూ ఫాస్టర్ గారు కృషిచేసి తమ పూర్తి వ్యాసాన్ని ప్రభుత్వం వారికి అందచేశారు. పెర్మనెంట్ సెటిల్మెంటు విధానాన్ని గురించి, ముఖ్యంగా చెంగల్పట్టు జిల్లాలో అది అమలు జరిగిన విధానాన్ని గురించి, విశాలంగా పరిశీలించి, ఫాస్టర్ గారు యీ వ్యాసాన్ని వ్రాశారు."

నాలుగో పేరాగ్రాఫ్‌లో ఈ విధంగా వ్రాయబడింది.

"పోరంబోకు—అనే శబ్దం తమిళ భాషలో పురంబోక్కు—అనే శబ్దంనుంచి పుట్టింది. విడిచిపెట్టబడ్డ, లేక ప్రత్యేకించబడ్డ, ప్రదేశాలు అని దీని అర్థం. ప్రజోపయోగానికి ప్రత్యేకించబడే గ్రామ కంఠాలు (village sites). చెరువులు, కాల్వలు, రోడ్లు, పశువులు మేసే పచ్చిక బయళ్లు, స్మశానాలు, వీటికిందికి వస్తాయి. కాని, ఈ శబ్దానికి మరొక విశాలమైన అర్థం కూడా ఉంది. కొండలు, అడవులు, ఉప్పు పర్రలు, ఇసుకరాసులు మొదలైన సాగుకు లాయక్‌కాని ప్రదేశాలన్నీ కూడా పోరంబోకు లలోకే వస్తాయి."

ఐదో పేరాగ్రాఫ్‌లో ఈ విధంగా ఉంది:—

"రాజ్యానికో పెర్మనెంట్ సెటిల్మెంటు విధానాన్ని అమలు పరచడానికి వేయబడ్డ నిబంధనల ప్రకారం, సాగుకు పనికిరాని ప్రదేశాలన్నీ రిజర్వు చేయబడ్డాయి. కాని, చివరిలాను దివానుల మాయలలోపడి, దేశీయోద్యోగుల మాటలు విని, యూరపియన్ ఆఫీసర్లు కొంత మంది యీ ప్రదేశాలన్నీ జమీందార్ల సొంత ఆస్తి అనే సిద్ధాంతాన్ని అంగీకరించారు."

కాబట్టి, పోరంబోకుల మైన, కొండలు, అడవులు, మొదలైన వాటి అన్నింటిమీద రైతుకు హక్కు గలదని బిల్లులో స్పష్టంగా వ్రాయబడాలి.

జమాబందీ

శిస్తు రేట్లు ఎప్పుడైతే శాశ్వతంగా నిర్ధారణ చేయబడతాయో, అప్పుడు జమాబందీల అవసరమే ఉండదు.

లోపాయికారీ రైతులు

లోపాయికారీ రైతుల హక్కులు, బాధ్యతలు-వీటిని గురించి మా ప్రశ్నావళిలో ఒక ప్రశ్నను ప్రత్యేకంగా చేర్చినప్పటికీ, సాక్ష్యం చాలా తక్కువ వచ్చింది. ఈ సమస్య యొక్క క్లిష్టతను బట్టి, విశేషంగా సాక్ష్యం తీయబడలేదు. కాబట్టి, యిందుపై మరొక విచారణ కమిటీని నియమించవలసియుంది. ఆ కమిటీ విశేషమైన శ్రమను ఓర్చి, ఓపికతో పరిశోధన చేయాలి. ఈ కారణాల వల్ల, మేము ఈ సమస్యపై ఎట్టి అభిప్రాయం యిచ్చుటకు ప్రయత్నించడంలేదు.

వివాదాల పరిష్కారం.

ఇప్పటి ఎస్టేటు ల్యాండ్ ఆక్టులో, రైతుకూ, జమీందారుకీ మధ్యగల తగాదాల్ని పరిష్కరించడానికి నియమించబడిన రూల్సు అన్నీ పూర్తిగా రద్దు చేయబడాలి. సాధ్యమైనంత యెక్కువ త్వరగా, వివాదాలు పరిష్కరించడానికి కోర్టులను స్థాపించాలి.

జమీందార్లకు రక్షణ.

రైతులు అక్రమంగా భూములలో ప్రవేశిస్తే, జమీందారుకు రక్షణ ఏది? అనే ప్రశ్నకు ఇక మీద అవకాశమే ఉండదు. ఎందువల్లనంటే, ఒక భూమి యొక్క యజమాని, ఆ భూమికి పక్కనే ఉన్న మరొక భూమికి కూడా యజమాని అయినట్లయితే, అక్రమమైన ఆక్రమణలు అనేవి ఉండనే ఉండవు. మరో విషయం. ఒక గ్రామస్థుడు, ఆ గ్రామానికి చెందిన సాముదాయిక భూమిలో ప్రవేశిస్తే, అది కూడా అక్రమమైన ఆక్రమణ అనిపించుకోదు. గ్రామస్థులు అట్టి భూమిపై యాజమాన్యం వహించి, దున్నుకోవడానికి న్యాయశాస్త్రం అంగీకరిస్తోంది. అక్రమంగా భూములు ఆక్రమించారనే ఆరోపణను ఎట్టి శిక్ష విధించకూడదు. అక్రమమైన ఆక్రమణ నిజంగా జరిగితే, రైతుకి ఆ భూమిమీద జిరాయితీ హక్కు ఏర్పడదు. ఈ బిల్లు యొక్క 154 వ సెక్షన్‌లో వివరించబడిన వాక్యాలకు మాత్రం అతడు లోబడి యుండాలి.

ఏజన్సీ ప్రాంతాలు.

గంజాం, విశాఖపట్నం జిల్లాలలో ఉన్న ఏజన్సీ ప్రాంతాలలో, నర్సీపట్నం వైపున చింతపల్లి వరకున్నూ, పార్వతీపురం వైపున అనంతగిరి, అరకు వరకున్నూ, యీరోజున బస్సులు ప్రయాణం చేస్తున్నాయి. ఇంతవరకూ వెనుకబడియుండే మాడుగుల ప్రాంతం కూడా నేడు యితర సామాన్య ప్రదేశాలలో (ప్లెయిన్స్) ఒక భాగం అని చెప్పవచ్చు. ఇదే విధంగా, తూర్పు గోదావరి జిల్లాలో భద్రాచలం పోలవరం, చోడవరం, ఎల్లవరం తాలూకాలను కూడా యిటువంటి ఏజన్సీ ప్రాంతాలుగా చూడకూడదు. ఒక్క నూగూరు తాలూకాను, విశాఖపట్నం జిల్లాలో చింతపల్లికి అవలవైపు ప్రదేశాన్ని, మాత్రం ఏజన్సీ పరిపాలన క్రింద ఉంచవచ్చును.

ఏజన్సీ పరిపాలనను నిర్మూలించేలోగా ప్రదేశాన్నంతటినీ సర్వే చేయించవలసి యుంటుంది. ప్రజలచే బాగుచేయబడిన ప్రదేశాన్ని ప్రత్యేకించి రిజర్వు చేయాలి. మిగిలిన ప్రదేశంలో ప్రజలు కాపురం ఉండడానికి విడిచి పెట్టాలి. ఏజన్సీ ప్రాంతాలలో మలేరియా భయం ఉన్నప్పటికీ, విద్యాధికుల్లోను—సామాన్య ప్రజలలోను నిరుద్యోగులుగా ఉన్నవారు అక్కడికి వెళ్ళి తప్పకుండా కాపురం ఉంటారు. నేడు నూగూరు తాలూకాలోను, చింతపల్లికి అవల వైపు ప్రదేశంలోను ఎంత ఎక్కువ మలేరియా ఉన్నదో 50, 60 ఏండ్ల క్రితం రాజమండ్రి లోను, విశాఖపట్నంలోను మలేరియా అంత కంటె ఎక్కువగా ఉండేది. ఆర్థికంగా సర్వే జరిగి, రాకపోక సౌకర్యాలు ఎక్కువ ఐతే, మలేరియా ఒక్క నిమిషంలో మాయమౌతుంది. అప్పుడు అనేక ఆర్థిక సమస్యలు సులభంగా పరిష్కరించబడతాయి. ఏజన్సీ ప్రదేశాలలో విరివిగా దొరికే సరకు మార్కెట్లలో త్వరగా అమ్ముడుపోతుంది.

ఈ విధంగా, భూముల్ని ప్రజలకు పంచి యిచ్చేటప్పుడు యితరులకు వాటిని అమ్మకూడదనే షరతు ఒకటి ముఖ్యంగా ఉండాలి. యీ నిబంధన పూర్తిగా అమలు జరపబడాలి.

సమాప్తం

మేము సూచించిన మార్పులలో కొత్త విషయం ఏదీ లేదు. సరియైనట్టి, న్యాయమైనట్టి, శిస్తు రేటు ఏదో తెలియజేస్తూ మేము యిచ్చిన అభిప్రాయం చాలాకాలం క్రితమే అమల్లో ఉంది. 1898 వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన "మదరాసు టెనెన్సీ బిల్లు" రైతుల యొక్క—జమీందార్ల యొక్క హక్కులేవో స్పష్టంగా తెలియజేసింది. పెర్మనెంట్ సెటిల్మెంటుకు ముందు సంవత్సరంలో నిర్ణయించబడిన రేట్లే న్యాయమైనవి అని బిల్లులో స్పష్టంగా వ్రాయబడి ఉంది. "రెంట్" అనే శబ్దాన్ని తీసివేసి, "ల్యాండ్ రివెన్యూ" అనే శబ్దం వాడవలసిందంటూ మొట్ట మొదటిసారి ఆ బిల్లు సూచించింది. శిస్తు రేట్లను గురించి తగాదాలు వచ్చినప్పుడు, పెర్మనెంట్ సెటిల్మెంటుకు ముందు సంవత్సరం నిర్ణయించబడిన రేట్లే సరియైనవి అని న్యాయస్థానాలు అని ప్రకటించేలాగు ఒక నిబంధన కూడా ఆ బిల్లులోనే ఉంది. కాబట్టి, 1898 లో ప్రవేశపెట్టబడిన "మదరాసు టెనెన్సీ బిల్లు"లో "సరియైనట్టి" అనే శబ్దాలకు ఈయబడిన నిర్వచనమే మేము కూడా మా నివేదికలో యిస్తున్నాం. ఆనాడు సదరు బిల్లు ఆక్టుగా ప్యాసైనట్లయితే దేశం—రైతులు ఎంతో బాగుపడేవారు. ఇప్పటి నిరంకుశత్వం, అదనపు శిస్తు రేట్లు లేకుండా పోయేవి. ఇవి దేశంలో విరివిగా వ్యాపించి పోయినందునే రైతాంగం యొక్క ఋణం 43 సంవత్సరాలలో 40 కోట్ల రూపాయల నుంచి 200 కోట్లకు హెచ్చిపోయింది.

కాబట్టి, మేము చేసిన సూచనలో విప్లవకరమైన మార్పులేవీ లేవు. 1898 వ సంవత్సరపు బిల్లులోను, 1802 మొదలు నేటివరకూ సరియైనదేనని అంగీకరించిన మదరాసు ప్రభుత్వము యొక్క, రివెన్యూ బోర్డువారియొక్క సూచనలలోనూ మా అభిప్రాయాలే ఉన్నాయి. గత 138 సంవత్సరాల నుంచీ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని తొలగించడానికి మాత్రమే మేము యిప్పుడు పూనుకొన్నాం.

మీర్జాపురంవారి అభిప్రాయాలు.

నా అభిప్రాయంలో, జమీందారే భూమికి యజమాని. మహమ్మదీయ రాజుల కాలంలో, ప్రభుత్వం—ప్రభుత్వం తరఫున పనిచేసే వ్యక్తులు భూమికి యజమానులని అంగీకరించబడింది. ఈ సిద్ధాంతమే ఆ రోజుల్లో కూడా అమల్లో ఉండేది. బ్రిటిష్ ప్రభుత్వం రాజ్యాధికారాన్ని మహమ్మదీయుల నుంచి స్వాధీనం చేసుకున్న తరువాత కూడా యీ సిద్ధాంతాన్నే అంగీకరించారు. పెర్మనెంట్ సెటిల్మెంటును సంబంధించిన ప్రభుత్వ రికార్డులలోను, పెర్మనెంట్ సెటిల్మెంటుకు పూర్వము కొద్ది సంవత్సరాల ముందు ప్రకటించబడిన ప్రభుత్వ రికార్డులలోను, 1802 వ సంవత్సరపు రెగ్యులేషన్‌లలోను, పెర్మనెంట్ సెటిల్మెంటు సనదులలోను, జమీందార్లనే భూమికి యజమానులుగా చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం యొక్క ఉద్దేశమైనట్లు స్పష్టంగా వ్రాయబడి ఉంది. అయితే, స్థానిక సాంప్రదాయాలకు అనుగుణ్యంగా, రైతులకు ఇవ్వబడిన శాశ్వత జిరాయితీ హక్కును తొలగించే ఉద్దేశం కూడా ప్రభుత్వానికి లేదు. 1822 వ సంవత్సరపు రెగ్యులేషన్ 4 లో యీవిషయం స్పష్టంగా వ్రాయబడి ఉంది. ప్రీవీ కౌన్సిల్‌వారి తీర్పు ప్రకారం, మదరాసు ప్రభుత్వం యొక్క నెం. 22, 299, 23, 318 రెగ్యులేషన్లలో జమీందారీ రైతుల కీయబడిన జిరాయితీ హక్కును గురించి చేయబడిన వ్యాఖ్యానం సరియైనది కాదు. ఎస్టేటు ల్యాండ్ ఆక్టులో నిర్వచించబడిన యీ శబ్దానికి అర్థం, సూచించబడిన విధానం, తారుమారు చేయాలని ఏజమీందారు నేను కోరటంలేదు. 'కుడివరందారు'కి భూమిమీద ఏ హక్కులైతే ఉన్నాయో, అవే జిరాయితీ రైతుకు ఉన్నాయి. వారసత్వపుహక్కు, విక్రయించుకొనే హక్కు అతనికి ఈయబడ్డాయి. ఈ హక్కులు ఎస్టేటు ల్యాండ్ ఆక్టులో చెప్పబడిన మాదిరిగా మాత్రమే అమలు జరగాలి. రైతుకి 'కుడివరం' హక్కు ఉన్నదంటే, జమీందారు భూమికి యజమానికాడు, అనే అర్థంలేదు.

పెర్మనెంట్ సెటిల్మెంటు

పెర్మనెంట్ సెటిల్మెంటు నాటికి రైతు చెల్లించవలసిన మక్తా మొత్తం స్థిరంగా నిర్ణయించబడి యుండలేదు. 1802 వ సంవత్సరపు పెర్మనెంట్ సెటిల్మెంటు ప్రకారం, మక్తా మొత్తం నిర్ణయించ బడిందని చెప్పడానికి ఎట్టి ఆధారాలు పెర్మనెంట్ సెటిల్మెంటును సంబంధించిన ప్రభుత్వ రికార్డులలోగాని, 1802, 1822 నాటి రెగ్యులేషన్లలోగాని, 1865 వ సంవత్సరపు రెంట్ రికవరీ ఆక్టులోగాని, మదరాసు ఎస్టేటు ల్యాండ్ ఆక్టులోగాని, హైకోర్టు ప్రీవీ కౌన్సిళ్ల తీర్పులలోగాని లేవు. ప్రభుత్వానికి జమీందారు చెల్లించవలసిన "పేష్కష్" మాత్రమే పెర్మనెంట్ సెటిల్మెంటులో స్థిరపరచబడింది. అంతే. ఆరోజుల్లో మక్తా చెల్లించే విధానం 'వరం' లేక 'పాలు పంచుకోవడం' అనే సూత్రంమీద ఆధారపడి యుండేది. అదే ఎక్కువ ప్రచారములో ఉండేది. 'మేల్వారం' లేక 'రాజభాగం' సాధారణంగా సగంపాలుకు తక్కువ ఉండేదికాదు. కొన్ని సందర్భాలలో మాత్రమే సగానికి మించుతూఉండేది. సరియైన కారణాలపై మక్తారేట్లు హెచ్చుకూడదని 1802వ సంవత్సరపు రెగ్యులేషన్లు ఏవీ నిషేధించి యుండలేదు. రెంట్ రికవరీ ఆక్టులోనే అట్టి నిషేధంలేదు. ఎస్టేటు ల్యాండ్ ఆక్టులో మాత్రం, ఒడంబడికలపై రేట్లు హెచ్చుచేసే పద్ధతి పనికిరాదని నిషేధించ బడింది. రివెన్యూ

(మిగతా 17 వ పేజీలో)

జో! జో!!

కామ్రేడ్ ముల్కురాజ్ ఆనంద్

నిద్రపో
నిద్రపో
నిద్రపో, అబ్బాయి!
నిద్రపోకపోతేవచ్చి
నిన్ను లేపేను!

అని ఫలిని తన తొడల మీద పండుకో బెట్టిన బిడ్డను—సంవత్సరపు బిడ్డ సురాజముఖిని—జోకొట్టింది, తాను జనుమును మెషిన్ కందిస్తూ.

ఎప్పుడైనా వాడు నిద్రపోయిన పాపాన పోయాడా?

ఏడువకు
ఏడువకు
ఏడువకు, అబ్బాయి!
ఏవిసైతె
నీ కళ్ళు, నీలాలు కావు!

వాడి ఒళ్లు వెచ్చగా ఉంది. తన తొడల మీద ఆ చిన్న అవయవాలు మండిపోతున్నా యని, పులుపు కంపు కొట్టుతున్నాయని ఆమెకు తెలుసు. జబ్బుచేసింది వాడికి. రోజల్లా కన్ను మూయలేదు. ఒకటే ఏడుపు —ఒకటే గోల.

ఇంజన్ చక్—చక్ మంది; తోలు బెల్టు ఖవ్ ఖవ్ మంది; బోల్టులు జిగ్—జిగ్ మన్నాయి; ప్లగ్‌లు టిక్—టిక్ మన్నాయి; నేల అంతా రైలు బండిలోని కొయ్యసీట్‌లాగా కంపించింది.

మెషిన్‌కి జనుము తెగ అందిస్తూ ఉండాలి ఆమె.

"బావ్‌రే బావ్' ఈ ముండ ఎందుకు అరుస్తుంది" అని అన్నది డీహారీ పల్లె పదాలు పాడుకుంటూ ఇతరులు పాడటం సహించలేని మరో నోటి తొందరగల స్త్రీ. ప్రహ్లాదవితతో.

నిద్రపో
నిద్రపో
నిద్రపో అబ్బాయి.......

ఫలిని గొంతుక జనుపపొట్టు మ్రింగటంవల్ల, బొంగురు పోతున్నది. రోజూ పమిటి ముక్కుకడ్డంగా పెట్టుకొనేది. కాని నేడు బిడ్డను జోకొట్టడంవల్ల వీలుగాలేదు.

పొట్టు అంతటా ఉంది. గోడలమీద, మెషిన్‌మీద తన ముఖంపైనా, ఎక్కడ చూచినా పొట్టే. ముక్కుల నుండి చెక్కిళ్ళమీదుగా, చెమటవల్ల వచ్చుబడ్డ తన వెండి కంటెమీదకు ధారగా ప్రవహిస్తుంది జనుప పొట్టు. తన కొడుకువంక ఒకసారి చూచుకొంది. మళ్లా తన చెక్కిళ్ళనుండి పై పెదవిదాకా కొట్టుకొన్న జనుప పొట్టును చూచి అసహ్యించుకొంది. అందుకనే పెండ్లికి వెండి కంటెనే కావాలంది. నగలు తీసివేయడం శుభ సూచన గాక పోయినా, ముక్కులు కుట్టించకుండా తిరస్కరించింది.

ఊఁ....ఊఁ....అంటూ సురాజముఖి ఏడ్చాడు, సన్నని కీచు గొంతుకతో అరిచాడు. ఫలిని హృదయములో చీకట్లు గ్రమ్ముకొన్నాయి. కాని ఫ్యాక్టరీలో నిర్మిస్తున్న షెడ్ ధ్వనిలో ఆ ఏడ్పు అణగిపోయింది.

నిద్రపో
నిద్రపో
నిద్రపో అబ్బాయి!
ఏవిసైతె
నీ కళ్లు
నీలాలుకావు....

ఆమె ఆ కుర్రాడి తలపైకి వంగి, వెచ్చగా ఉన్న కను బొమ్మలను తాకుతూ పాడింది. సురాజముఖి ఏడుస్తూ కన్నుల రుద్దుకొంటూ ముడుచుకొన్న చిరుత హస్తాలను ముద్దాడింది. మళ్లా ఆ దయ్యపు మెషిన్ లోకి కొత్త జనుం పారేసింది.

పగిలిపోయిన వెదురు బొంగుల గుస గుస లాగా కన్పించింది ఆమె గొంతు. ఇవాళ పాట మామూలు లాగా రాక చాలాసార్లు స్వరం తప్పింది.

, బాధపడుతోన్న ఆమె పెద్ద కళ్ళు బిడ్డ నుండి మరలాయి. నల్లటి బోల్టులు—పిస్టన్; షెడ్ నిండా దట్టముగా క్రమ్ముకొన్న నల్లటి పొగ మేఘాలు; నోరు తెఱచి వున్న మెషిన్ వైపుకు ఆమె దృష్టి మరలింది.

ఆమెకు వళ్లు తిరుగుతుంది.

ఆమె ప్రసవించే నాటికి ఆ నెలల పూర్వం గాబోలు ఇలా ఒకసారి ఒళ్లు తిరిగింది; కడుపులో ఒక గడ్డ పారతో త్రవ్వి కదలించినట్లుంది. నోటినిండా నురుగు వచ్చి, నోరంతా నూనెకంపు వేసింది అపుడు. గర్భం వృద్ధి కావడం, ప్రియుని ముఖం జ్ఞప్తికి రావడం, వాంతులను తగ్గించేసింది.

ఉత్తర పర్వతాలనుండి వచ్చిన నాటి ప్రియుని జ్ఞప్తికి తెచ్చుకోడానికి ఆమె ప్రయత్నించింది.....

ఆ మోటుకుర్రాడు తన భర్త 'కిరోధర్'తో మాట లాడినపుడు అతని కళ్ళు ఎంత తళ తళ మెరిసినాయి! తన వంక చూచినపుడు ఎంత సిగ్గుపడుతూ చూచాయి అతని కళ్లు! సురాజముఖి కళ్ళు కూడా అతని కళ్ళు లాగానే ఉన్నాయి. సురాజముఖి అవయవాలు కూడా అన్నీ అదే పోలిక. కాని అతనికి ఎప్పటికీ తెలియదు తా నా బిడ్డ దండ్రినని. ఎందుకని? వాడే ఒక బిడ్డ మెరుపులాగా వచ్చి, ఉత్తర పర్వతాల పిడుగులా వెళ్ళిపోయాడు.

ఎక్కడికి వెళ్ళాడు? ఆమె ఆశ్చర్యపడింది. ఎవ బాటుతో ఆవేదన రగల్చడానికే అతడు వచ్చాడా? ఎక్కడికి వెళ్లాడు? మళ్లా వేసవి వచ్చింది. క్రిందటి వేసవి వరకు అతడు ఇక్కడే ఉన్నాడు రోజుల కొలది, పట్టణానికి పైన ఉన్న ఆకాశం వంక, ఉత్తరంగా చూస్తూ ఉండేవాడు. చివరకు అటే వెళ్లాడు.కాని ఇప్పుడీ విశాల ప్రపంచంలో అతడెక్కడా ఉన్నట్లు లేదు. సురాజముఖి మాత్రం తన చేతుల్లో పడుకొని ఉన్నాడు. అతడి పేరే బిడ్డకు పెట్టుకొంది. ఇక ఆమెకు మిగిలింది కాగిపోయిన ముఖం మీద కన్నీళ్లు; చెక్కిళ్లనుండి గడ్డం మీదకు ప్రవహించుతున్న అశ్రుధార.... "ఓ! అతడెక్కడున్నాడు? ఆ అల్లరి పిల్లకాయ! తన ప్రియుడు, బిడ్డ! ఎంత సాధారణంగా ఉండేవాడు? ఎంత మొండివాడు? ఎంత ఆనందంగా ఉండేవాడు!...."

"నేను పెద్దవాణ్నవుతాను. వివాహం— 'కిరోధర్' నాకు మగడు కాబోతడు."

ఊఁ... ఊఁ..., అంటు పిల్లవాడు కేకపటం మొదలు పెట్టాడు.

ఇంజన్ చక్-చక్ మంది; తోలు బెల్టు ఖవ్-ఖవ్ మంది; బోల్టులు జిగ్-జిగ్ మన్నాయి; ప్లగ్‌లు టిక్-టిక్ మన్నాయి; నేల అంతా రైలు బండిలోని కొయ్య సీటు లాగా కంపించింది.

ఆమె మెషిన్‌కి జనుము అందిస్తూనే ఉండాలి.

"బావ్-రే-బావ్ ఈ పెదవ కేమి వచ్చింది? కాసేపు సముదాయించలేవమ్మా?" అన్నది ప్రక్కనున్న స్త్రీ.

ఫలిని ప్రియుణ్ని చూచింది స్వప్నంలో లాగ, స్వప్నంలో, ఒక రోజున అతడు తన ప్రక్కన నిల్చొని నవ్వుతున్నాడు. అతన్ని తన వక్షస్థలాని కదుముకోవాలని ప్రయత్నించింది. అతని వైపుకు చేతులు చాపగానే మెలకువ వచ్చింది. మెలకువ వచ్చే సరికి తాను ఆ చీకట్లో కిరోధర్ వంక వెదుకుతున్నట్లు తెలుసుకొంది. కిరోధర్ ఆమె తనను కోరుతున్నదను కొని దగ్గరగా తీసుకొన్నాడు. ఆ నాటి స్వప్నంలో లాగ మళ్లా ఇపుడతను కన్పించుతున్నాడు. అతడెక్కడో పర్వతాలలో ఉంటూ ఉండాలి. ఏం చేస్తున్నాడు?—బహుశా స్వేచ్ఛగా తిరుగుతూ....కాని తానో తన బిడ్డతో ఇలా బంధింపబడి ఉంది........

బిడ్డ వంక చూద్దామని వంగింది: అతని కళ్లు తెఱచి వున్నాయి; ముఖం కదలటంలేదు; అతడిక ఏడవలేదు. మంచిదే. మెషిన్‌కి బాగా జనుం అందించ వచ్చు.

నిద్రపో
నిద్రపో
నిద్రపో అబ్బాయి:

అని నెమ్మదిగా అంటూ జో కొట్టింది మళ్లా.

సురాజముఖి కళ్లు ఆమె వంక అదే విధంగా చూస్తున్నాయి. చల్లగా, మొద్దగా, కొయ్యబారిన చేయి ఒక ప్రక్కకు వ్రేలాడుతోంది. తన చేతులపైన బిడ్డను ఆడిస్తూ, జనుమును వదిలేసింది ఫలిని.

బొమ్మ కదలడంలేదు.
చచ్చి పోయాడు.

కప్పు ఎగిరిపోయేటట్లు కీచుమనే గొంతుకతో ఆమె కెవ్వుమని అరిచింది.

ఎ. ఏ. ఏ అని ఏడుస్తూ తన చెక్కిళ్ళను, రొమ్మును బాదుకో సాగింది.

'బావ్—రే—బావ్ ఎందు కేడుస్తుం దీ ముండ. ఏం వచ్చింది' అన్నది ప్రక్క నున్న స్త్రీ.

'అయ్యోనాయనా! నాయనా! తండ్రీ! కొడుకా....!' అంటూ ఫలిని జుట్టు పీక్కుంది.

స్త్రీలంతా చుట్టు ముట్టారు.

"ఏమిటి గొడవ? ముండల్లారా! ఎందు కిట్లా పిచ్చెక్కినవాళ్లల్లాగా పరుగెత్తుతున్నారు." అన్నది ఆడ మేస్త్రీ.

ఇంజన్ చక్—చక్ మంది; తోలు బెల్టు ఖవ్-ఖవ్ మంది; బోల్టులు జిగ్—జిగ్ మన్నాయి; నేల అంతా రైలుబండిలోని కొయ్య సీటులాగా కంపించింది.

—'నేషనల్ ఫ్రంట్' నుండి.

గుండెల జలదరింపజేసే తుపాను వార్తలు

పశు, ధన, మానవ నష్టం!

తూర్పు తీరాన్నంతా ఊడిచివేసింది తుపాను. బంగాళాఖాతంలో విశాఖకు తూర్పున 150 మైళ్ళ దూరంలో ప్రారంభించి రేగిన తుపాను ఆంధ్రదేశంలో సుమారు 2 కోట్ల రూపాయలకైన ఆస్తిని నాశనం చేసింది. ఎన్నో పశువులను బలిగొంది. ఎందరినో మానవులను మింగివేసింది. ఉభయ గోదావరి కృష్ణా మండలాలు ఈ నష్టానికి గురి అయినాయి.

కృష్ణా జిల్లా

బందరు పట్టణంలో 1864 లో వచ్చిన ఉప్పెన వచ్చి ఊరంతా ఊడ్చివేస్తుందనే భయం అందరినీ బాధించింది. జిల్లాకోర్టుకు పోయే మార్గంలో మోకాలి లోతు నీళ్ళు రోడ్ల మీద ప్రవహించాయి. రైలు రోడ్డు దాకా సముద్రం నీరు పొంగి వచ్చింది. [illegible] నష్టమే లేదు. [illegible] వేలల్లో మనిషి లోతు నీరు నిలిచింది. [illegible] ఇంజను [illegible] ఇంజను [illegible] ఎగిరిపోయింది.

బందరు లగాయతు నిడుమోలు వరకూ రోడ్ల [illegible] పంటల స్థలికి [illegible] నీళ్ళల్లో తేలుతు న్నాయి. [illegible] బందరు తాలూకాలు పూర్తిగాను, దివి, గుడివాడ తాలూకాలు కొంత భాగమూ తుపాను వల్ల చాల నష్టపడ్డాయి. కేవలం తూర్పు కృష్ణా జిల్లా లోనే 200 మందికి ప్రాణహానియు, వేలకొలది పశువు లకు మరణమును, సంభవించినట్లు ఇంతవరకూ రెక్క [illegible] జిల్లా కాంగ్రెసు కమిటీ [illegible] తెలియ జేశారు. [illegible] గ్రామంలో 100 పశువులు చనిపోయాయి. బందరు తాలూకాలో 65 గ్రామాలలో 9,760 పాకలు కూలిపోయాయి. 486 పెంకుటిళ్లు పడిపోయాయి. 4191 పశువులు చనిపోయాయి. 18మంది మనుష్యులు చనిపోయారని తెలుస్తోంది. బందరు మునిసిపల్ ఏరి యాలో 2,825 పాకలు, 378 ఇండ్లు పడిపోయాయి. 2[illegible] ఎకరాల భూమిలో పైరు నష్టమయింది.

పశ్చిమ గోదావరి జిల్లా

ఈ తుపానువల్ల పశ్చిమ గోదావరి జిల్లాలో నరు ప్రమాదానుంచి ఉప్పు కెరటం వచ్చి నర్సాపురం, భీమవరం తాలూకాలలో కొన్ని వేల యకరాల మేర పంటలను నాశనం చేసింది. జిల్లాలో ప్రవహించే కాలువలు, ఏరులు, [illegible] ఏరులు, అన్నీ పొంగాయి. ఏలూరు మొదలు నర్సాపురం వరకూ పొలాలన్నీ నీళ్ళతో నిండి తెల్లటి కెరటాలు వేస్తున్నాయి. కోతలు కొన్ని గ్రామాలలో అయిపోవటంవల్ల పనలమీదవున్న సంపద కొట్టుకపోయాయి. మిగతాది కళ్ళ వెన్నులు రాల్చి వేసింది. ఉప్పు గాలికి చెట్లు, సస్యములు మాడి పోయాయి. దబ్బ, నిమ్మ, అరటి, బత్తాయి, కొబ్బరి, చెరుకు తోటలు అన్నీ సర్వనాశనం అయాయి. నర్సా పురంలో ఉప్పు కెరటంవల్ల గోదావరి పాయగట్లు తెగి పోయాయి. నర్సాపురం, పొన్నపల్లి, పేరుపాలెం గ్రామాల పల్లెలు యిళ్ళన్నీ కొట్టుకొని పోయాయి. [illegible] గ్రామములో పదివేలు మునిగిపోయాయి. పనలు కొట్టుకొని పోయాయి. అరటి తోటలు విరిగి పోయాయి. ఎనుబుముష్టి ముదునుకాల్వ పొంగి మట్టు పల్లెల వేలన్నీ ముంచి వేసింది. ముమ్మారు యీ గ్రామానికి లక్షన్నర రూపాయల నష్టము వచ్చింది. యింతవరకుదాకా తుపానువల్ల 50 వేల రూపాయలు కిమ్మత్తయిన పంట నాశనం అయింది. 4 వేల రూపా యిల ఖరీదైన పడవ పెత్తనాలు చల్లారు. చిన్న మొక్కలుకూడా చచ్చాయి. అవన్నీ నీళ్ళపై తేలుతు తున్నాయి. కుప్పలు రెండు గజాల లోతు నీళ్ళలో మున్నాయి. పనలమీద నున్నది కాలవలలో కొట్టుకొని పోయింది. ఎడుకు తాలూకాలోని మల్లపూడి అను గ్రామంలో కోతల కోసం తూర్పు గోదావరి జిల్లా నుండి వచ్చిన 14 గురు కూలీలు ఒక పాకలో కూర్చుని ఉండగా ఆ పాక వారిపై కూలింది. 4 గురు మరణిం చారు. మిగిలినవారు గాయ పడ్డారు. గాయపడిన వారిలో కొందరు అపాయ స్థితిలో నున్నారు. ఒక పది ఎకర ముల చేనిలోనూ పనమీద ఉన్న పంట యీ తుపాను వల్ల కొట్టుకుపోవడం చేత ఒక రైతు కాలువలో పడి ఆత్మహత్య చేసుకొన్నాడు. మా మూలు రోజులలోనే నాల్లేరువల్ల వేల కొలది ఎకరాల భూమి నీళ్ళతో మునిగి ఉంటుంది. ఇక ఈ తుపానుకు ఇంకా ఎన్నో వేల ఎకరాలను ఈ తుపానువల్ల కొల్లేరు మింగి ఉంటుంది. 15 రోజులు పూర్తిగా ఎండగాస్తేనేగానీ యీ ముంపు తగ్గదు. వీరవాసరము గ్రామంలో 7 వేల యకరాల ఆయకట్టులో, 5 వేలు నీటిలో మునిగిపోయి ఉన్నాయి. 800 ఎకరములలో కోసిన పంట పనలు కొట్టుకొని పోయాయి. సుమారు 600 యిండ్లు - కేవలం నిరుపేదల యిండ్లు కూలి పోయాయి. నిడదవోలు తాలూకాలో రాళ్ళమడుగు యర్ర కాల్వలు వరదలు వచ్చాయి. నిడదవోలు ఫిర్కా లోనే, నిడదవోలు, సెట్టిపేట, తాళ్ళపాలెం, దారిమట్ల, కంసాలిపాలెం, రావివరం, మారంపల్లి నందమూరు జగన్నాథపురం మొదలగు గ్రామాలలోనే 8 వేల యక రాల భూమిలోని పైరు నీట మునిగింది. కుప్పలు కొట్టుక పోయాయి.

తూర్పు గోదావరి జిల్లా

కొమరగిరి పట్నంలో 500 యకరాల భూమిలో పనమీద నున్న పంట కొట్టుకొని పోయింది. 2500 యకరాల భూమిలోని పంట ఉప్పు నీటిలో మునిగి ఉన్నది. కొబ్బరి తోటలు పువ్వెలతో సహా రాలిపో యాయి. 2000 ఇండ్లపై కప్పులు పూర్తిగా లేచిపో యాయి. ఆ గ్రామంలో సుమారు 1½ లక్షల రూపా యల కిమ్మత్తు అయిన ఆస్తి పోయింది. అంకంపాలె ములో ఇదివరకే తెగుళ్ళ వల్ల కొంత పాడయినపంట యీ తుపానుతో పూర్తిగ పాడయింది. జొన్న, మిర్చి, పొగాకు, కందిచేలన్నీ నాశన మయాయి. యే రైతుకు కూడా అణా అయిన ఆదాయం వచ్చే అవకా శము లేదు. తెల్లవారే వరకు జీవిస్తామనే ఆశను యీ గ్రామంలోని రైతులు వదలివేశారు. పంచలపాకలో గంగాధర రామారావు పేట అంతా నీటితో మునిగిపో యింది. కూలీల ఇండ్లు కొన్ని కూలిపోయాయి. మరి కొన్ని నీటితో నిండి ఉన్నాయి. చెట్లు గాలికి విరిగి కొమ్మల మీద పడటంవల్ల కొన్ని కొంపలు కూలాయి. [illegible] అల్లవరం, [illegible] పేట, వైనతేయ, వని [illegible] గ్రామాల కొంపలు కూలి పోయాయి. [illegible] కాస్తా [illegible] కొట్టుకు పోయింది. 26-11-38 వ తేదీ పగలు రాత్రి కలిసి 27 మైళ్ల వర్షం కురిసింది. [illegible] నుండి ప్రవహించే వంపాదిని, [illegible] ప్రవహించే [illegible] నది ఏకటింగా పొంగి పైగ్రామాలలో ముంచివేసి కాస్తా కొట్టుకుపోయింది. 100 పశువులు, 500 మేకలు, వరి కుప్పలు, పనలు, మిర్చి, శనగ, వగైరా సస్యా లన్నీ కొట్టుకొని పోయాయి.

400 ఇండ్లు కొట్టుకొని పోయాయి. తుని తాలూ కాలో యీ వరదలవల్ల 50 వేల రూపాయలు నష్టం వచ్చింది. ఈ ప్రాంతంలో [illegible] పొంగడంవల్ల రైలు రోడ్డు తెగిపోయింది. రైల్వే వంతెనలు కూలి పోయాయి. వింజి, కొత్తపాలెం గ్రామాలలో సము ద్రం పొంగడం వల్ల, మనిషి లోతు నేటిలో ఇండ్లు మునిగి ఉన్నాయి. ఉండేటందుకు చోటు, అవతలికి పోయేటందుకు మార్గం లేక ప్రజలు మహా బాధపడు తున్నారు. ఉండ్రేశ్వరపాలెం వద్ద సముద్రం పొంగి ఊళ్ళ మీదికి వచ్చి పడింది. జన నష్టం కాలేదు. పంటలు, పాకలు అన్నీ సముద్రంలోకి పోయాయి. 25 వ తేదీ రాత్రి 12 గంటలకు సముద్రం పొంగి ఒక కెరటం 10 మైళ్ళవరకూ కట్ట దాటి వంచి.పోం. గచ్చ కాయ పోర, చిర్రయానాం, మూసాంలిప్ప, సూరసాని యానాం మొదలయిన 30 గ్రామాలు ఆనవాలయినా లేకుండా సముద్రం లోనికి కొట్టుకొని పోయాయి. మనుష్యులు కూడా కొట్టుకొని పోయారు. ఉప్పు నీరు వచ్చి చద్దనపల్లి, ఉప్పాడి, పల్లంపర్రు, కాట్రేనికోన, వగయిరా గ్రామాలలోని పనలమీద, కుప్పలమీద నున్న పంటంతా సముద్రంలోకి కొట్టుకొని పోయింది. కోన సీమలోని తోటలు చాల భాగం విరిగిపోయాయి. 4 సంవత్సరాలవరకూ మళ్ళీ కాపు మళ్లపం. ఉండేశ్వ రము, మిర్తిపాడు, కానవరం, బిచ్చంపేట, గుమ్మ లూరు, కాటవరం, వల్లగొండ, మునికూడలి మొద లయిన గ్రామాల తాలూకు సుమారు 4 వేల యకరాల భూమి తొర్రిగెడ్డ, కొండ కాల్వల నీటి వల్ల మునిగి పంట అన్నీ పాడయినాయి. 26 వ తేదీని చొడవర ములో తొడలోతు నీరు ప్రవహించింది.

గుంటూరు జిల్లా

రేపల్లె తాలూకాలో చాలా గ్రామాలు ఈ తుపాను వల్ల నష్ట పడ్డాయి. బేతపూడి గ్రామంలో 20 హరిజన గృహాలు, 40 మిగతా ఇండ్లు కూలి పోయాయి. హరి జనవాడ అంతా నీటితో నిండి ఉన్నది—చాలా ఇండ్ల కప్పు లెగిరి పోయాయి — పల్లెకోన, కారుమూరు, కోనేటిపురం, పెదపులివర్రు, ఓలేరు, గొరికిపూడి, నల్లూరు, నల్లూరుపాలెం, సింగుపాలెం మొదలయిన గ్రామాలలోని పంటలన్నీ ధ్వంసం అయిపోయాయి.

అనేక గ్రామాలలో రిలీఫ్ కమిటీలు ఏర్పడి స్థాని కముగా సహాయము చేయుచున్నాయి. కమిటీలు

(మిగతా 16 వ పేజీలో)

తాలూకా రైతు మహా సభలు

సర్వాపురం తాలూకా రైతు మహాసభ

పై మహాసభ [illegible] వ తేదీన పాంకొల్లులో శ్రీ [illegible] గారి అధ్యక్ష తను సమావేశమై, యీ క్రింది తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించెను. రైతులు సుమారు 7 గ్రామాలనుంచి [illegible] వచ్చిరి.

25-11-38 వ తేదీని నాటి తుపానువల్ల కలిగిన నష్టమును గురించి జిల్లా కలెక్టరుగారి తప్పుడు రిపో ర్టును ఖండించుచూ; సముద్రపు పొంగువల్ల నష్టపడ్డ భూములన్నిటికి రెండవ పంటకు నీరివ్వవలెనని ప్రభుత్వమును కోరుచూ; తుపానువల్ల పైరులు సాంత ముగా నాశనమైనందున భూస్వాములకు రావలసిన ముక్తాలు ఈ సంవత్సరం రద్దు చేయవలసిందని ప్రభుత్వమును, భూస్వాములను కోరుచూ; జమీందారీ గ్రామాలకుకూడా రైతులకు రెమిషన్ ఇప్పించవలె నని జమీందారులను కోరుచూ; పేలంపాడు లంక భూములకుకూడా పూర్తి పాటి సొమ్ము రద్దు చేయవలసిందనియూ; కొబ్బరి నిమ్మ బత్తాయి వగైరా శాశ్వత తోటలకు మితిలేని నష్టం వచ్చింది కాన వాటికి కనీసం మూడు సంవత్సరాలు పూర్తి రెమిషన్ ఇప్పించవలెననియూ, సముద్ర ప్రాంతాలలో నివసించు [illegible] గృహ నిర్మాణానికి వెదురు తాటి మొదలగు నవి ప్రభుత్వము, జిల్లాబోర్డువారు ఉచితంగా ఇప్పించ వలెననియూ; ఫిర్కాకు ఒక స్పెషల్ ఆఫీసరు చొప్పున [illegible] నియమించి రెండు, మూడు రోజులలో తుపానువల్ల కలిగిన నష్టమును అజమాయిషీ చేయించి తగు సహాయం చేయవలసిందని నరసాపురం కలెక్టరు గారిని కోరుచూ; తాలూకాలో వున్న మురుగు కాలవ లన్నీ వెంటనే మరమ్మతు చేయించవలసిందనియూ; తుపాను అపాయకష్టం పొందిన రైతులు తాము ఇవ్వ వలసిన బాకీలు, డిక్రీలు మొదలయినవి అమలు జరుప కుండా ఆజ్ఞయమని ప్రభుత్వాన్ని, షావుకార్లను కోరుచూ; తుపాను నష్ట పరిహారంగా ప్రభుత్వం ఈ సంవత్సరం పూర్తి రెమిషన్ రైత్వారీ రైతులకుకూడా ఇప్పించవలయునని కోరుచూ తీర్మానించ బడెను.

తణుకుతాలూకా రైతుమహాసభ

పై మహాసభ 3-12-38 వ తేదీని శ్రీ కొవ్వలి గోపాలరావుగారి అధ్యక్షతను సమావేశమై, తుపాను వల్ల పాడైపోయిన అరటి, నారింజ, బత్తాయి, నిమ్మ, కొబ్బరి తోటలకు, పైరు భూములకు పూర్తి రెమిషన్ ఇప్పిస్తూ, తోటల అభివృద్ధికై సహకార బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించవలసిన దనియూ, డి. పి. డబ్ల్యు. వారి యొక్క, ప్రభుత్వముయొక్క పోరంబో కలలోని తాటిచెట్లను బీదవారి గృహ నిర్మాణమునకు ఇప్పించవలసిన దనియూ, పంచాయతీ బోర్డుల ఫండ్సు నుండి తగు ధన సహాయము తుపానువల్ల నష్టపడిన వారికి చేయుటకు అనుమతి నిప్పించవలసిన దనియు, మురుగుకాల్వ సౌకర్యములు త్వరలో కలిగించవలసిన దనియు మద్రాసు ప్రభుత్వము వారిని కోరుచు తీర్మా నించబడెను.

జమీందారిణీ గారు— తాగుబోతులు

గన్నవరం ఎస్టేటు అడవి నెక్కలం గ్రామములో చిరకాలం నుంచీ రైతుల హక్కు భుక్తములో ఉన్న సుమారు 1000 యకరముల అరణ్యమును నరికించ పరిపివిధా ఎస్టేటు అమెందారిణీగారు తలచి, సుమారు పది [illegible] వచ్చిరి, దీన్ని అడ్డుచేయదలచిన వివి రైతులు ఇన్‌జంక్షన్ ఆర్డరు కొరకు బెజవాడ మునసబ్ కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా, 30-11-38 వ తేదీని మునసబు గారు సదరు పిటీ షన్‌పై ఇన్‌జంక్షన్ ఆర్డరు ఇచ్చారు. ఈలోగా జమీం దారిణీ గారు 28-11-38 వ తేదీని ముస్తాఫాపురం వగయిరా గ్రామాలనుంచి 150 మంది క్రైస్తవులు మొదలైనవారిని తీసుకొని వెళ్ళి, వారికి కల్లు—సారా యిచ్చి పోయించి, గ్రామములోని రైతులను భయపెట్టు చున్నందున రైతులు మదరాసు రెవిన్యూ మంత్రిగారికి జిల్లా పోలీసు అధికారులకు తంతి ద్వారా తెలియజే శారు. ఈ అల్లరినిగురించి విచారించుటకు 30-11-38 వ తేదీని అడవినెక్కలంను గ్రామం వచ్చిన పోలీసు ఇనస్పెక్టరు గారు పూర్తిగా విచారణ జరుపనందున, గ్రామంలో ఉన్న పరాయి గ్రామస్తులవల్ల తమ ఆస్తి పాస్తులకు ఏమి భంగం కలుగునోయని అచ్చటి రైతు లందరు భయపడుచున్నారు.

ముసునూరు వెంకటప్పయ్య

రైతులకు హెచ్చరిక

జనవరి 12 నుండి 19 వ తేదీ వరకు జమీన్ రైతు వారము. ఈ వారములో ప్రతి దినమూ బహిరంగ సభలు జరిపి ప్రకాశంగారి కమిటీ రిపోర్టును బలపరు చుతూ తీర్మానాలు చేయాలి. జనవరి 20 వ తేదీన జమీన్ రైతు డే— ఆనాడు ఊరేగింపులు గావించి రైతులకు కావలసిన మార్పులు సూచించూ పిటీషన్లు తీర్మానాలు ప్రభుత్వానికి తెలియ జేయాలి.

వివిధ సభలలో జరిగిన తీర్మానాలు (1) ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘానికి (2) పత్రికలకు (3) ప్రభు త్వానికి తప్పక పంపాలి. అన్ని తీర్మానాలలోను ప్రకాశంగారి కమిటీ రిపోర్టును బలపరుస్తూ మిగిలిన సూచనలుండాలి.

ఇట్లు,
అధ్యక్షులు,
ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం.

జమీందారీ విచారణ కమిటీ నివేదికపై విమర్శన

బ్రిటిషు ప్రభుత్వం వారికి పూర్వం జమీందార్ల అవ సరం కలిగి, వారికి కొన్ని విధులు నిర్ణయించి, రైతుల వద్ద శిస్తు వసూలు చేసే ఏజంట్లుగా, సృష్టించారు. పెర్మనెంటు సెటిల్‌మెంటులో జమీందార్ల హక్కులు బాధ్యతలు నిర్వచించబడ్డాయి. కాని, ప్రస్తుతము జమీం దార్లు తామ విధులను నిర్వర్తించక పోవుటయేగాక, రైతులను అనేక విధములుగా బాధించుచున్న విష యము జగద్విదితం. అట్టిచో, మదరాసు ప్రభుత్వ జమీందారీ విచారణ కమిటీవారు జమీందారీ విధాన నిర్మూలనము తమ ఆశయంగా ప్రకటించి యుండ వలసినది. అట్లు చేయకపోగా, పై పెచ్చు రానున్న కొత్త చట్ట పీఠికలో జమీందారీ విధానమును అంగీ కరించినట్లు సూచించ బడింది. ఇది మిగుల విచార కరము, ప్రజాభిప్రాయమునకు విరుద్ధం, ప్రజా ప్రతి నిధులకు తగనిపని.

నీటి పారుదల వసతులు, బంజరు భూములు, పోరంబోకులు, కొండలు, వాలకలు, పచ్చిక బయళ్లు, ఇతర సాముదాయిక భూములు—వీటియందు రైతులకు పూర్తి హక్కులు ఉండవలెననియు, అక్రమ వసూళ్ల శిక్షార్హము చేయబడవలెననియు, భూములను సర్వే చేయించవలెననియు— మొదలయిన సూచనలు రైతు లను తృప్తిపరుపను.

జలాధారములను జమీందారు మంచి స్థితిలో ఉంచ వలెననియు, క్రొత్త వాటిని ఏర్పరచవలెననియు, వీలు న్నచో ప్రభుత్వం జలాశయన్ని [illegible] ఏర్పాటు చేయవలె ననియు, జమీందారు మరమ్మతులు చేయించనిచో ప్రభుత్వమే అతని ఖర్చులమీద చేయించవలె ననియు, కమిటీవారు సూచించిరి. ప్రస్తుతము ఉన్న చట్టము లోనూ యిట్లే ఉన్నది. ప్రభుత్వమే జలాధారములను స్వాధీనపరచుకొని, వాటి పోషణకగు ధనమును రైతు సారీనా జమీందారుకు చెల్లించు [illegible] వసూలుచేసి ఖర్చుపెట్ట వలెను. పంచాయితీలున్నచోట నీటి వసతు లను వాటికి స్వాధీనం చేయవలెను.

పట్టాలు ఇచ్చు బాధ్యత, శిస్తు వసూలుచేసే [illegible], జమీందారుకే వదలుట రైతులకు హానికరము. జమీం దారు చట్ట వ్యతిరేకముగా ప్రవర్తించుచో, అన్ని విధ ముల అశక్తులైన రైతు ప్రభుత్వోద్యోగుల వద్దకునూ, న్యాయస్థానములకును పోలేడు. చట్ట నిబంధనలను అమలు జరిపించుకోజాలడు. అశక్తులయిన రైతులకు రక్షణ యిచ్చుట కాంగ్రెసు ప్రభుత్వము యొక్క విధి. కాన, పట్టాలిచ్చుట, శిస్తు వసూలు చేసే హక్కు ప్రభు త్వమే తీసుకొనుట ధర్మము.

పెర్మనెంటు సెటిల్మెంటు నాటికి ఉన్న అడవులు, కొండలు, గ్రామకంఠములు మొదలగు పెక్కు సాము దాయక భూములను, బంజరులను, జమీందారులు తమ ప్రయివేటు భూములుగా మార్చుచున్నారు. ఇట్టి భూము లపై కూడ, కమిటీ నివేదిక ప్రకారము, జమీందారుకు ఎట్టి హక్కు లేదు. కాన, అట్టి ఆక్రమణలను రద్దుచేసి, సాముదాయిక భూములను ప్రజోపయోగములకు వదలి, బంజరు భూములను పేద రైతులకు—కూలీలకు పంచి పెట్టవలెను. కొన్ని అడవులు, కొండలు మొదలయిన సాముదాయిక భూములను జమీందారులు తమ బంధు వులకును, ఇతరులకును రైతీభూములుగా మార్చి పట్టా లిచ్చిరి. అట్టివి ప్రజోపయోగమునకై ప్రభుత్వము శాసనరీత్యా ఇప్పించవలెను.

ప్రస్తుతమున్న ఎస్టేట్సు ల్యాండ్ ఆక్టు ప్రకారం ఈనాం గ్రామములుకూడ ఎస్టేట్లే. వానిని గూర్చి కూడ యీ కమిటీవారు సూచన లివ్వవలసి యుండగా, అట్లు చేయక ఈనాం గ్రామములను ఎస్టేటు నిర్వచనం నుండి తొలగించుట విచిత్రము. భూమికి యజమాని రైతే అను సాధారణ సూత్రము అంగీకరించినప్పుడు, ఈనాం రైతుల కది వర్తింపజేయ కుండుట శోచ నీయం. కమిటీవారి ఈ ధోరణి ఈనాం రైతుల్లో ఆందోళన కలిగించుచున్నది. ప్రజా ప్రతినిధులగు ప్రస్తు తము మంత్రివర్గం ఈ అభివృద్ధి నిరోధకమగు సూచ నను అంగీకరించినచో, అప్రతిష్టపాలుగాక తప్పదు.

రైతులీ సమయమున ఏ మాత్రము ఏమరి యుండి ననూ, తీరని నష్టం వాటిల్లును, జమీందార్లు అన్ని విధముల రైతుల హక్కులను నిరోధించుటకు తీవ్ర ప్రయత్నములు గావించెదరు. వీటిని ఎదుర్కొనుటకు రైతు, కాంగ్రెసు, సోషలిస్టు, యువజన సంఘములు నిర్ణీత కార్యక్రమం ప్రకారం తీవ్ర ప్రచారం, ఆందోళన లేవదీయవలెను.

నుంకర సూర్యనారాయణ బి. ఏ.
కార్యదర్శి, కృ॥ జి॥ రైతు సంఘం.

ఈ వారం వార్తలను పరిశీలించి, ఈ వెర్రి ప్రపంచము ఏలాపెళ్లుతుందో తెలుసుకుందాము.

చైనా యుద్ధరంగం

జపాను, చైనా పక్షవలన దాంబుంతో ముందరిపము మరియొక పర్యాయము జరిగింది. కొంతను చుట్టు ప్రక్కల యుద్ధం సాగుతూనే ఉంది. క్వాంగ్సు రాష్ట్రానికి ముఖ్యపట్టణమైన క్వీలిన్‌లో జపాను దాంబుం వర్షము వలన 500 మంది మరణించారు. పట్టణము ధ్వంసమయింది. ఉత్తర చైనాలోను, మధ్య చైనాలో హాంకో సమీపాన, దక్షిణ చైనాలో కాంటను వద్ద జపాను బ్రహ్మాండమైన సైనిక ప్రయత్నాలను చేస్తూఉంది. జపాను పన్నాగము ఉత్తరము న చైనాలోని మొదలుగాని. దక్షిణమున బర్మా సరిహద్దున నున్న యునాన్ రాష్ట్రము వరకు, ఆక్రమించుకొని, చైనాను రెండుగా చీల్చడానికి ప్రయత్నించుట. పశ్చిమయము చైనా పరిమిత భాగము. దానిని పశ్చిమమునకు దానికి ముందు కొనసాగిస్తూనే వశపరచు కొని చైనాను ఆయుధాలు. సరఫరాలు రానీయక చేయాలని చూస్తూఉంది. అప్పుడే చుంకింగును అనే ముఖ్యపట్టణాన్ని పట్టుకుంది. (పన్నెండు సంచికలో చైనా పటమునోసం ఎదురు చూడండి)

యాంగ్సెయాంగ్ నదిలో విదేశ నావల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని అమెరికా, ఇంగ్లండు కోరాయి. జపాను ప్రభుత్వము దానిని నిరాకరించింది. జపాను యుద్ధమంత్రి బోలో, ప్రతిను చైనాలోని వాస్తవ పరిస్థితులను చూచి, జపానుతో రాజీకి రావాలన్నారు. అమెరికా పూరాతన ఒడంబడికలను అంటిపెట్టుకొని ఉండడము వెర్రితనమన్నారు. జపాను, చైనాలోను, సోవియటు యూనియనుతోను, ఒకేసారి ఢీకోవలసి ఉంటుంది; దానికి కావలసిన యుద్ధసన్నాహాలు జపాను చేస్తుందన్నారు.

అమెరికా జపానుయొక్క ఈ విజృంభణానికి జవాబుగా కాచోలు తన ఆయుధాలను విరివిగా పెంపొందించుకొంటూ ఉంది. ఒక లక్ష మంది సైమానికులను, లక్ష పన్నెండు వేల విమాన మెకానిక్కులను తరిఫీదు చేస్తూ ఉంది. యుద్ధము వస్తే, సంసిద్ధంగా ఉండాలని, ఆయుధాలను విరివిగా తయారు చేయాలని అమెరికన్ యుద్ధ సెక్రటరీ వాన్నును ప్రకటించారు. నేను అమెరికా తన యుద్ధావసరాలేమిటో తెలిసికొని తయారు కావాలన్నారు. అమెరికా ఇదివరకు ప్రపంచములో ఎప్పుడను లేనట్టి యంత్రయుత కాల్బలాన్ని తయారు చేస్తూ ఉంది.

పాలస్తయిను యుద్ధరంగము

పాలస్తయినులో హైఫా సమీపమున బ్రిటిషు సైన్యానికి అరబ్బుల సైన్యానికి యుద్ధం జరిగింది. 34 గురు అరబ్బులు, చనిపోయారు. ఇద్దరు బ్రిటిషు సైనికులు మాత్రమే చనిపోయారట: మరి ఆరుగురికి గాయాలు తగిలినాయట: ఒక 20 మంది అరబ్బు నీడలు అరబ్బు రక్షణ పార్టీగా ఏర్పడి. అరబ్బు స్వాతంత్ర్య పోరాటానికి నాయకుడైన ముఫ్తీకేమ తమకు విశ్వాసము లేదన్నారు. అరిని మూలమున పాలెస్తయినులో అరబ్బులు అనేక మంది వంది చేయ బడ్డారట. బ్రిటిషు ప్రభుత్వంతో కలిని పని చేస్తూంటట: లండనులో జరుగబోయే కాన్ఫ

రెన్సులు ప్రతినిధులుగా వెళ్ళ సహాయము చేస్తారట: కాని పాలస్తయినుకు మంది విప్లవము కాని ప్రస్తుతము సిరియా (ఫ్రెంచి మాండేటు)లో ఉన్న 70 మంది అరబ్బు నాయకులు ముఫ్తీని బలపరుస్తూ ఒక ప్రకటన గావించారు. అరబ్బులు తమ హక్కులను ఆపేక్షిస్తూ ఉన్నా



అరబ్ విప్లవ నాయకుడు — షేక్ యూసుఫ్ అబూ

వని తమతో సహకారము చేస్తున్నారని ప్రకటించారు. దానికి బాటదాని ప్రతిని ప్రభుత్వము ప్రయత్నిస్తూ ఉంది. అవి ఏమవుతో మోసపుచ్చుతాయో, ముఖ్యంగా రెండు దేశాల కాన్ఫరెన్సు నాటి కాన్ఫె చూడిన ఫాంటేయులను అనరే మోస పుచ్చరేట.

జర్మనీలో యూదులు

పాలస్తయినులో యూదుల ప్రయత్నుకోసం పోర్లాడుతూ ఉన్నారంటుంది బ్రిటిష్ ప్రభుత్వం. అయితే యూదులను తెగ బాధపెడ్తే జర్మనీలో మాత్రము లాలోచి మానరు. జర్మనీలో యూదుల బాధలు మరింత యెక్కువయ్యాయి ఈ వారములో, పెళ్లిని సినిమాలలో, నాటకాలు, నిరసనలు, గానికా మందిరాలు, మ్యూజియములు, ఆట స్థలాలు, స్నానాగారాలు, యూదులు వెళ్ళరాదనని పట్టాలు చేయబడ్డాయి. ఆనే సినిమాలు వెళ్ళరాదని శాసించారు. ఆని నిషేధించబడిన స్థలాలో నివసించే యూదులు పోలీసుల వద్ద నుండి పర్మిట్టులను పుచ్చుకోవాలి. ఈ పర్మిట్టులు 12 గంటలు మాత్రము చెల్లుతాయి. తిరిగి వేరే పర్మిట్టులు పుచ్చుకోవలసి ఉంటుంది. యూదులు పురుషులు స్త్రీలు కూడ "డేవిడ్ యొక్క నక్షత్ర చిహ్నాము" (యూదుల చిహ్నముగా) పసుపుపచ్చ రంగులో, ఇల్లు విడిచి బయటకు వచ్చినపుడు వేసుకోవలయు నని శాసించారు. యూదులెవరూ కారు ఉంచుకోరాదట. యూదులయొక్క డ్రైవింగు లైసెన్సులన్నీ రద్దు చేయబడ్డాయట. 2 లక్షల మార్కులు చేసే కారును 10 మార్కులకు ఒకడు అమ్ముకొన్నాడట: మరియొకడు రెండు కారులను ఒక సవరును అమ్మివేశారు. యూదుల యొక్క పెన్షనులను ప్రభుత్వము లాక్కొంటూ ఉంది. యూదులతో పురుషులందరూ, స్త్రీలను ఎవరు ఉండేవారు. ఏక్షణాన అరెస్టు చేస్తారో అని భయాలతో జీవిస్తూ ఉన్నారు. మొన్న డిసెంబరు 8 వ తారీఖున గోబెల్సు, గొరింగులు, "జాతీయైక్యతా దిన"మని పరేడోత్సవాలు చేయ వచ్చును. వెళ్లను రోజు యూదు లందరూ, 8 గంటలవేళ ఇండ్లలో ఉండవలసిన వచ్చింది.

ప్రపంచ
ఫ్రెంచి కార్మికులపై

జర్మనీ : పోలండు

[illegible] జర్మనీలో పోలండు యూదులను పంపివేసిన తర్వాత [illegible] రెండు తెగలకు. అందేగాక [illegible] పోలిష్ దేశీయులు [illegible] జర్మనీ ఆస్ట్రియాను కాని తెలుసు [illegible] యుక్రేనియను దేశ (సోవియటు దేశములోని యుక్రేనియను) వా మంది [illegible] జర్మనీ ఒక స్వతంత్ర యుక్రేనియా ఏర్పాటు చేయడానికి ప్రాపగాండా ప్రారంభించింది. దీనితో పోలండుకు కొంత కంగారు కలిగింది. జర్మనీ హిట్లరు వద్ది "హ్యాన్ లార్డ్స్"ను చూసి ఫ్రాన్సు (జర్మనీకి చెందినది) జర్మనీకి ఇవ్వ మన్న పోలండు ఖావాలెన్ని ఎప్పుడు ఆ మంచి సంబంధాలో అని సోవియటు యూనియనుతో ఒక ఒడంబడిక చేసుకుంది. 1932లో చేసుకొన్న నాన్ అగ్రెషన్ పాక్టు (ఒక దేశముపై రెండవ దేశము దండెత్తరాదనే ఒడంబడిక) ప్రకారము వ్యవహరించాలన్న నిర్ణయాలు. పరస్పర వ్యాపారాభివృద్ధికోసం తగు ఏర్పాట్లు చేసుకోవడం. మిగిలిన సరిహద్దు తగాదాలను పరిష్కరించు కోవడం, ఈ ఒడంబడికలోని షరతులు. ఈఒడంబడికను సాకుగా తీసుకొని తిరిగి జర్మనీ సైన్యాన్ని (మొబిలైజు) ఆయత్తము చేస్తూఉందని వార్తలు వస్తున్నాయి. సోవియటు యూనియనుపై నాడి పెదలి సోవియటు యుక్రేయినును, పోలండు యుక్రేయినును, చకోస్లొవేకియాను తన ఆధీనములోకి తేవడానికి చేసే ప్రయత్నమైన కావచ్చు. లేదా మ్యూనిక్ ఒడంబడికను చేసుకొన్న తరువాతి యుద్ధ ప్రయత్నాన్ని పనులేని తన హక్కుల కోసం నమ్మి చేస్తామని ప్రకటించిన ఫ్రెంచి కార్మికులను బెదిరించడానికైనా కావచ్చు.

జర్మనీ : రుమేనియా

రుమేనియా రాజు, లండను వెళ్ళి బ్రిటిషు మంత్రి వర్గంతో మాట్లాడిన పిదప జర్మనీలో హిట్లరుతో కూడ కలసి సంభాషించారు. కాని తిరిగి రుమేనియాకు వచ్చినప్పటి నుండి, రుమేనియను ఫాసిస్టుపార్టీ అయిన "ఐరన్‌గార్డు"ను అణచివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

బ్రిటను ఫ్రాన్సులు జర్మనీకి వ్యతిరేకంగా పూర్తిగా రుమేనియాకు ఆర్థిక సహాయము చేస్తామని చెప్పియుండక పోయినను, జర్మని పలుకుబడిలోకి పూర్తిగా రుమేనియా వెళ్ళకుండుటకు కొంత సహాయము చేస్తామన్న వాగ్దానముచేసి యుండవచ్చు. జకోస్లొవేకియా, హంగేరిలలో ప్రపంచ యుద్ధమునకు ముందు తమకు చెందిన భాగాలను, తిరిగి ఇమ్మని అందోళన ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. ఈభాగాలు ముఖ్యంగా రుమేనియా, యుగోస్లేవియాలలో ఉన్నాయి. యుగోస్లేవియా ముసోలినీ అంత చేరింపకాన వానికోలికిపోక రుమేనియాపై పడ్డాయి. అంతేగాక హంగేరీ, జకోస్లొవేకియాలు

[illegible] దిగి ఉన్నాయి. [illegible] రుమేనియాకు [illegible] [illegible] ప్రాంత [illegible].

[illegible] ఫ్రెంచి [illegible] (ఫాసిస్టు) పార్టీ [illegible] కార్మిక నేతలు. [illegible] ప్రభుత్వం వారిని అరెస్టు చేసింది. ఫాసిస్టు పార్టీ ఆణచివేయడానికి [illegible] యుద్ధ మంత్రిగా ఉండిన అంటోనెస్కు ప్రభుత్వ [illegible] చేసింది. ఇతను [illegible] ఐరన్‌గార్డు నాయకుడను కాడ్రియానును [illegible] పట్టేవారు. రుమేనియను ఫాసిస్టులు, [illegible] నాయకుని కాడ్రియనును జైలునుండి [illegible] పంపించారు. కాని, కాడ్రియనును, [illegible] [illegible] సైనికులు కాల్చి చంపేశారు. రుమేనియా [illegible] ఫాసిస్టులు [illegible] కాల్చి [illegible]. కాని ప్రభుత్వం వారిని [illegible]...

జర్మనీ సమీప ప్రాచ్య దేశాలు

నానాజాతి సమితి సభలో మ్యూనిక్ [illegible] ఒడంబడిక అంశాల విధించబడము, [illegible] విధానము చేసిన వెంటనే ఏర్పాటైనట్టుగా [illegible] ఈ దేశాలు ఆవలంభించ వలసినది లేదు. ఇష్టము వచ్చిన వారు మ్యూనిక్ అనుసరించ వచ్చుననే బ్రిటిషు విధానము [illegible]. ఇరాను, ఇరాన్ (పర్షియా), [illegible] స్థానాలు బలపడ్డాయి. జర్మనీ రాయబారి హెర్ ఫుహరు బ్రహ్మాండమైన స్వాగత మొసంగినారు టర్కీ ప్రజలు. అంతేగాక టర్కీలోని ప్రధాన పత్రిక యూలస్, పత్రికా సంపాదకుడు పాలీ రిఫ్కీ అట్టై రాము [illegible] విధానానికి మరియొక విధానానికి కలుగబోయే యుద్ధములో రాము తటస్థంగా ఉండవలని ప్రకటించారు.

అంతేగాక ఇరాన్ చక్రవర్తి, హిట్లరు ఆహ్వానమును అంగీకరించి జర్మనీకి జర్మనీ వర్తక వ్యాపార విషయాలను గూర్చి [illegible] దానికి వెళ్లనారట. హిందూ దేశము [illegible] జర్మనీ తన వర్తకాన్ని పెంపొందించడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంది.

మొన్న కామన్సు సభలో బ్రిటిషు వర్తకముపై చర్చ జరిగింది. ఆ చర్చలపై వివ స్టన వ్రాస్తూ, లండను టైమ్సు పత్రిక, యూరపు ఆగ్నేయ మూలనున్న దేశాలలో జర్మనీ వర్తకము విరివిగా సాగిస్తే తమ కెట్టి అభ్యంతరమూ లేదని చెప్పింది. రష్యా సరిహద్దు పొడుగునను జర్మనీ ప్రాబల్యము ఎక్కువ కావడము బ్రిటనుకు ఇష్టమే. బ్రిటిషు బూర్జువా దృక్పథములోని ఈ మార్పే, ఆవస్ట్రేలియా [illegible] యందు స్నేహంతో ఉన్న పై రాజ్యాలు నేడు తటస్థభావము వహించడానికి కారణమయింది.

శాంతి ఉఛారపడిపోతుంది.

[illegible]

స్పెయిను యుద్ధరంగం

[illegible] ... ఫ్రాన్సు, [illegible] ... మాటలకు ఫలితం [illegible].

ఇంగ్లండు నుంచి, స్పెయిను 30,000 [illegible] ... స్పెయిను [illegible] ... "మేము స్పెయిను [illegible] ... కాని స్పెయిను [illegible] ... అని మా [illegible] ... స్పెయిను ప్రజలను సుర [illegible]"

ఫ్రాంసు, ఇంగ్లండు [illegible] ... (యుద్ధముచేసే ప్రభుత్వానికి [illegible]) [illegible] ... ఈ [illegible] ... స్పెయిను ప్రభుత్వానికి ఆహార వస్తువులేమీ రాకుండా చేయడానికి సాధ్యముకాదు. ఆహారవస్తువులు స్పెయిను ప్రభుత్వానికి [illegible] ... స్పెయిను ప్రభు త్వాన్ని ఓడించడము ఫ్రాంకో తరముకాదు. ఫ్రాంకోను బలపరుస్తూ ఉన్న ఇటలీ జర్మనీల తరముకాదు. అందుచే ఫ్రాంసు, తన సరిహద్దునుంచి ఆహార వస్తువులను స్పెయిను ప్రభుత్వానికి పంపకుండా చేయాలని, ఇటలీ కోరుతూ ఉంది.

ఫ్రాంసు : ఇటలీలు

ఇటలీకి, స్పెయిను యుద్ధము సాగేకొంది [illegible] సంభవించేటట్లు ఉంది. స్పెయిను ప్రభుత్వాన్ని ఓడించాలంటే ఫ్రెంచి ప్రభుత్వాన్ని [illegible] తనకు అనుకూలంగా చేసుకోవాలని ఇటలీ ప్రయత్నిస్తూ ఉంది.

[illegible] ఇటాలియను పార్లమెంటు సమా[illegible]యింది. దానిలో [illegible] ... [illegible], ట్యునీసియా, [illegible] ... "ట్యునీసియా, [illegible], [illegible]" [illegible].

[illegible] ఇటలీకి [illegible] ... ఇటలీ [illegible] ... ఫ్రాంసుతో [illegible].

[illegible] ... ఫ్రాంసు 1881 [illegible] ... [illegible] ... 84 [illegible]. 1935 లో ఇటలీ [illegible] ... ఫ్రాంసు [illegible] ... ఒక ఒడంబడిక చేసుకుంది. ఆ ఒడంబడిక ప్రకారము, [illegible], [illegible] అనే చిన్న ద్వీపాన్ని ఇటలీకి ఫ్రాంసు ఇచ్చివేసింది. ఇటలీ ట్యునీసియాలో ఫ్రాంసు [illegible] ... అయితే ఇప్పుడు ఇటలీకి [illegible] ... ఫ్రెంచి ప్రభుత్వ [illegible] ... ఇంగ్లండు ఫ్రాన్సులు, అబిసీనియాపై ఇటలీ అధికారాన్ని గుర్తించిననే, [illegible] ఫ్రెంచి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఆరంభించింది.

ఇటలీయొక్క కొంతెమ్మ కోర్కెలు: —

1. ట్యునీసియాను ఇటలీకి ఇచ్చివేయాలి.

2. సూయజు కాలువగుండా పోయే నౌకలపై రేట్లు తగ్గించాలి. ఈ కాలువపై మేనేజ్‌మెంటు ఒక ఫ్రెంచి కంపెనీది. రేట్లు ఎక్కువగా నుండుటచే ఇటలీ అబిసీనియాకు ప్రతి రోజూ పంపించాలని వస్తూ ఉన్న సైన్యానికి, దానికి కావలసిన ఆహార వస్తువులకు, చాల ధనాన్ని కట్టుకోవలసి వస్తూ ఉంది. అందుచే దానిని సూయజు కాలువ కంపెనీని ఒక పబ్లిక్ యుటిలిటి కంపెనీగా మార్చాలని ఇటలీ కోరుతుంది. అంటే ప్రజోపకరములగు పనులు చేసే కంపెనీ నష్టము వచ్చినా ఏ విధంగా తక్కువ రేట్లకే ప్రజలకు తన వస్తువులను ఇస్తూ ఉంటుందో, అలాగే సూయజు కాలువ కంపెనీకూడ చేయాలని ఇటలీ అంటూ ఉంది.

3. తూర్పు ఆఫ్రికాలోని ఫ్రెంచి సోమాలి లాండులోని "జిబోటి" పట్టణాన్నుండి అబిసీనియా ముఖ్యపట్టణము అడిస్ అబాబా వరకు ఉన్న ఫ్రెంచి రైల్వేని ఇటలీకి ఇచ్చి వేయాలి.

4. జనరల్‌ఫ్రాంకోకు అనుకూలంగా ఉండేలాగున స్పెయిను సమస్యను పరిష్కరించడానికి ఫ్రెంచి ప్రభుత్వము ఒప్పుకోవాలి.

ఫ్రెంచి పత్రికలు [illegible] సంపాదకీయాలు వ్రాస్తున్నాయి. [illegible] ఫ్రెంచి రాయబారిగా ఉంది, మ్యూనిచ్ ఒడం[illegible]

[illegible]



[illegible] ముస్సోలినీ

[illegible] ... [illegible] అనే [illegible] ... [illegible] ... తెలియచేశారు "[illegible] ఇటలీ అన్నిటికి [illegible] ... నికి [illegible]." [illegible]

[illegible] కార్సికాలో ఫ్రెంచి [illegible] పడుస్తూ 30 వేల మంది [illegible] చారు, ఇటలీ రాయబారి [illegible] దానికి [illegible] చేశారు. ట్యునీసియాలోని ఫ్రెంచి [illegible] ఫ్రెంచి ప్రభుత్వాన్ని బలపరుస్తూ ప్రదర్శనాలు చేశారు.

"కాని ఇటాలియను పత్రికలు "[illegible]" (ఉన్న పరిస్థితిని అలాగే ఉంచవలెను) లాభం లేదంటున్నాయి. ఇంగ్లండు తమ [illegible] బలపరుస్తూ ఉండని, ఇటలీ కోర్కెలను అంగీకరించడానికి ఫ్రాంసు తయారు కావాలని, దానికి ఇంగ్లీషు ప్రభుత్వం ఫ్రాంసుకు సలహా ఇవ్వాలని వ్రాస్తున్నాయి. ఇటలీలోని బ్రిటిషు రాయబారి [illegible] ఫ్రెంచి ప్రభుత్వం, ఫ్రాంకోకు అనుకూలంగా స్పెయిను సమస్యను పరిష్కరించడానికి ఒప్పుకుంటే, మిగిలిన [illegible] ఇటలీ [illegible].

[illegible] ఫ్రాంసు [illegible] స్పెయిను విద్రోహి ఫ్రాంకోకు [illegible]

[illegible] ... ఇటలీ [illegible] ... [illegible] ... "[illegible]" [illegible] ... [illegible] ... [illegible] ... [illegible].

కార్మిక పోరాటం

[illegible] ... ఫ్రెంచి [illegible] ... [illegible] ... జర్మను [illegible] ... [illegible] ... [illegible] ... నది. దీనివలన ఫ్రెంచి [illegible] ... 1935 లో [illegible] ఒడంబడిక [illegible] ఫ్రెంచి—సోవియట్ ఒడంబడిక [illegible] రాలు మొదలుపెట్టింది. [illegible], ఇటలీ జర్మనీలతో [illegible]. ఫ్రెంచి [illegible] వర్గము పూర్తిగా సోవియటు ప్రభుత్వముతో కలిసి పని చేయడానికి [illegible]. దీని ఫలితం ఇంగ్లండు చెప్పిన ప్రకారము చేయ మొదలు పెట్టింది. ఇంగ్లండును [illegible] [illegible]కి నూటికి నూట [illegible]. [illegible] కియా జర్మనీ హస్తగతమయిన పిదప, ఇక సోవియటు తోటి ఒడంబడిక నిరుపయోగమని ఫాసిస్టు మూకలో ఫ్రెంచి [illegible] చేయడానికి పూనుకొంది. ఫ్రాన్సులోకూడ ఫాసిస్టు [illegible] నెలకొల్పడానికి పూనుకుంది. ఫ్రెంచి కార్మికులు పార్లమెంటు ఇచ్చిన [illegible], పార్లమెంటు అనుమతి లేనిదే [illegible] చేసే అధికార మున్నది, రద్దుచేయడానికి [illegible] పింది. ఫ్రెంచి కార్మికులు ఈ [illegible] వ్యతిరేకంగా, [illegible] [illegible] జయప్రదంగా చేశారు.

(మిగతా 22 వ పేజీలో)

జమీందారీ రైతు నివేదిక

సోషలిస్టుల సూచనలు

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శి పి. సుందరయ్యగారిట్లు వ్రాయుచున్నారు :—

5. శిస్తు:— అట్టి ఆయిలుదారికి వచ్చు నప్పటి నుండి 1 సంవత్సరం లోపల సర్వేగాని ... 1923 ... అట్టి ప్రకా రము సర్వే చేయబడి సర్వే రికార్డులు ... ఉండవలెను.

6. శిస్తు వసూలు:— (a) రైతుయొక్క శిస్తు బకాయికై రైతు యొక్క ... గాని, వెలంగాని వేయరాదు.

(b) రెంటుసూట్లను తాలూకా ఆఫీసుల్లో ... జమీందార్లు దాఖలు చేయవలెను.

జమీందారీ రైతు నివేదిక బలపర్చండి!

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం వారు సూచించిన ప్రచారపు ఏర్పాట్లు.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ సాధారణ సభా వేశము ది 4-12-38 వ తేదీ బెజవాడ ఆఫీ సులో శ్రీయుత కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తి గారి అధ్యక్షతను సమావేశ మయింది. సభకు ఆంధ్ర దేశంలోని వివిధ ప్రాంతాలనుండి 30 మంది రాష్ట్ర సంఘ సభ్యులును, 50 మంది ... పని చేయు చున్న రైతు సేవకులును విచ్చేసిరి.

ఈ సమావేశంలో గావింపబడిన కొన్ని తీర్మానాలు.

కెమాల్ అటాటర్క్ కి. ... తెల్పారు. ... కృష్ణా ఉభయ గోదావరీ జిల్లా ప్రజలకు సానుభూతితెల్పి ప్రభుత్వాన్ని స్థానిక సంస్థలను, ప్రజలందరిని వారికి సహాయం చేయ మని హెచ్చరించారు.

1. ప్రచారపు ఏర్పాట్లు:—

రైతు యాత్రలను జయప్రదముగా తప్పనిసరిగా ఆయా క్షేత్రములలో జరుపవలెను. ఆ సంఘ ... యాత్రా వివరాలను ... వెంటనే పంపవలెను.

(g) క్షేత్రాలకు సంబంధించిన గ్రామము లలోను, సాధ్యమయిన ... గ్రామము లలో యీ బిల్లు వెలువడి ... రైతులపై జమీందార్లు ... అక్రమములు, ... సాగింపు చున్నారో, వాటి వివరములు ... తెలియచేయవలెను.

(h) ఈ సందర్భములో జమీందార్లు రైతు లను ... చేయు ... రైతు సభలు, యాత్రలు, జయప్రదముగ సాగింపబడుటకును రైతులకు ... గాను ...

విద్యార్థి ఉద్యమము : మన ప్రస్తుత కర్తవ్యము.

కామ్రేడ్సు:
ని. సూర్యనారాయణ, కె. వెంకటరామశాస్త్రి

... ఆ విశేష వివరాలు ఎవి అనునది తరువాత వివరిస్తాం.

మనము గడించిన అనుభవాలు.

1. మన ఉద్యమానికి ...

2. ప్రాథమిక హక్కులకై జరిగిన పోరా టముల వలన ...

(Class composition) ... ఆ ప్రత్యేక స్వభావాన్ని అనుసరించి కార్య క్రమం ఏర్పరచాలిసి వుంటుంది. ...

ఈ క్రింది మార్గములలో వివిధ పద్ధతులు [illegible]

1. అధ్యయన సంఘములు (Study circles) [illegible]

[illegible]

2. విద్యావ్యాప్తి కార్యక్రమము-(Adult Education Campaign).

[illegible]

(3) ఈ కార్యక్రమము విద్యార్థులను [illegible] ప్రజా [illegible] (masses) [illegible]

[illegible]

